

2వ పేజీలో...

## కాళేశ్వరం పై
# కాగ్ నివేదిక

***గత ప్రభుత్వ విధానాలను తప్పు పట్టిన కాగ్***
***ఖర్చు పెరిగింది..అయకట్టు పెరగలేదు***
***అనుకూలంగా లేని ప్రదేశం లో మల్లన్న సాగర్***

హైదరాబాద్: కాళేశ్వరంపై కాగ్ నివేదికను ప్రభుత్వం గురువారం నాడు అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. రిపోర్ట్ లో గత ప్రభుత్వ విధానాలను కాగ్ తప్పు పట్టింది. ప్రాజెక్టు వ్యయం 122 శాతం పెరిగింది. కానీ అయకట్టు 52 శాతం మాత్రమే పెరిగింది. ప్రాజెక్టు డీపీఅర్కు ముందు రూ.25వేల కోట్లతో ప్రతిపాదనలు వున్నాయి. ప్రాజెక్ట్ వ్యయం రూ.63వేల352 కోట్ల నుంచి రూ.లక్షా 2వేల 267 కోట్లు పెరిగిందని కాగ్ పేర్కోంది. ప్రాజెక్టుతో కలిగే ప్రయోజనాలను ఎక్కువ చేసి చూపించారు. ఏటా విద్యుత్ చార్జీల కోసం రూ.10వేల 374 కోట్లు ఖర్చు అవుతుంది. అదనంగా నిర్వాహణ ఖర్చు రూ.272 కోట్లు. ప్రాజెక్టు నిర్వాహణ ఖర్చు ఏడాదికి రూ.10వేల 647 కోట్లు. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.81,911 కోట్లు.

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: హైదరాబాద్ లో సేవాలాల్ జయంతి ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సేవాలాల్ విగ్రహానికి పూల మాలుల వేశారు. ఆయనకు నివాళులు అర్పించారు. బంజారాలను ఎస్టీల్లో నాటి ప్రధాని ఇందిరా గాంధీ చేర్చారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందువల్లే సివిల్ సర్వీసుసహా అనేక ఉన్నతమైన ఉద్యోగాలు పొందారని తెలిపారు. ఆదివాసీలు తెలంగాణలో ఉద్యమంలో చురగ్గా పాల్గొన్నారు. సీతక్కకు మంత్రి పదవి ఇచ్చి గౌరవించామని చెప్పారు. సంత్ సేవాలాల్ జయంతి రోజు ఆప్షనల్ హాలీడే ఇచ్చామన్నారు.సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రూ. 2 కోట్లు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తండాల్లో సింగిల్ టీచర్ పాఠశాలలను మూసివేసిందని విమర్శించారు. అన్ని తండాల్లో , గూడెలాల్లో పాఠశాలలను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అన్ని తండాల్లో బీటీ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీసేవాలాల్ మహరాజ్. నాగరిక సమాజానికి దూరంగా అటవీ ప్రాంతాల్లో జీవిస్తున్న గిరిజనులకు దిశానిర్దేశం చేసిన మహనీయుడు. బంజారాల ఆలోచన, జీవన విధానంలో మార్పులు తీసుకొచ్చారాయన.



2వ పేజీలో...

## తండాల్లో బీటీ రోడ్లు
# నిర్మిస్తాం

- తండాల్లో , గూడెలాల్లో పాఠశాలలను ప్రారంభిస్తాం
- సేవాలాల్ జయంతి ఉత్సవాలకు రూ. 2 కోట్లు
- ఉన్నతమైన ఉద్యోగాలు పొందుతున్న బంజారాలు
- బంజారాలను ఎస్టీల్లో ఇందిరా గాంధీ చేర్చారు
- సేవాలాల్ జయంతి ఉత్సవాలల్లో సీఎం రేవంత్ రెడ్డి



2వ పేజీలో...

## పెద్దలకు నమస్కారాలు, పిల్లలకు
# ప్రేమాభినందనలు

***రాయ్‌బరేలీతో మా కుటుంబ బంధాన్ని మాటల్లో చెప్పలేను***
***మీరంతా నన్ను మీ మనిషిగా అక్కున చేర్చుకున్నారు***
***రాయబరేలీ వాసులకు సోనియా గాంధీ లేఖ***

రాయబరేలీ, : కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు, ఎంపీ సోనియా గాంధీ తన నియోజక వర్గమైన రాయబరేలీ వాసులకుఒక లేఖ రాశారు. నేడు రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేసిన సోనియా.. ఇన్నాళ్లుగా తమ కుటుంబాన్ని ఆదరించిన రాయబరేలీ వాసులను ఉద్దేశిస్తూ రాసిన ఆ లేఖ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ‘ పెద్దలకు నమస్కారాలు, పిల్లలకు ప్రేమాభినందనలు. రాయ్‌బరేలీతో మా కుటుంబానికి ఉన్న బంధాన్ని మాటల్లో చెప్పలేను. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో మీరు మా మామగారైన ఫిరోజ్ గాంధీని మీ ప్రతినిధిగా లోక్‌సభకు పంపారు.

## హెూంగార్డు కుటుంబానికి
# రూ. కోటి పరిహారం ఇవ్వాలి
### కేసీఆర్ ను డిమాండ్ చేసిన మంత్రి కోమటి రెడ్డి



నల్గొండ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవడంపై మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి స్పందించారు. “అసెంబ్లీలో చెప్పాల్సిన విషయాలను.. సభకు రాకుండా డుమ్మాలు కొట్టి.. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి.. బహిరంగ సభలు పెట్టి అమాయకుల ప్రాణాలు తీయడం మానుకోవాలని” మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హితవు పలికారు. సభకు రావాలని ప్రతిరోజు అహ్వానాలు పంపినా.. కేసీఆర్ వైపు నుంచి స్పందనం లేకపోవడం ఆయన దొరతనానికి నిదర్శనమని మంత్రి కోమటరెడ్డి అన్నారు. కేసీఆర్ వైఖరిని ప్రజలంతా గమనిస్తున్నారని, తగిన సమయంలో వారే గట్టిగా బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. దేశంలోనే అత్యంత భారీగా తొమ్మిది వందల కోట్ల పార్టీ ఫండ్ కలిగిన పార్టీ బీఆర్ఎస్ అని విమర్శించారు. నల్గొండ వద్ద ఎమ్మెల్యే లాస్యా నందితా కారు క్రింద పడి చనిపోయిన హెూంగార్డు నవ కిషోర్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అసందర్భంగా, అవసరం లేకున్నా.. వందల కోట్లు ఖర్చుపెట్టి 30వేల మందితో సభ ఏర్పాటు చేశారన్నారు. అబద్ధాలు, అసత్యాలు చెప్పి ప్రజలను అగం చేయాలని చూస్తున్నారు.

## తెలంగాణ భవన్‌లో ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి



**హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15:** గొప్ప సంఘసంస్కర్త, గిరిజనుల అరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు గురువారం తెలంగాణ భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బీఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఅర్‌హాజరయ్యారు. సేవాలాల్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..ప్రజలు మత్తు పానియాలు, హింసకు దూరంగా ఉండాలని సేవాలాల్ పిలుపునిచ్చారన్నారు.యావత్ భారతదేశం గర్వించదగ్గ అధ్యాత్మికవేత్త సేవాలాల్ మహరాజ్ అని అభివర్ణించారు. సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. అలాంటి మహనీయులు చూపిన మార్గంలో పయనించి దేశాభివృద్ధి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, కొప్పుల ఈశ్వర్, ఎంపీ మాలోతు కవిత, వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కరీంనగర్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: నేషనల్ డ్యాం సెఫ్టీ అథారిటీ నివేదిక వివరాల వెల్లడి విజయవంతంగా తొలిదశ ప్రజాహిత యాత్ర ముగిసిందని ప్రకటనకాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డ్రామాలాడుతూ ప్రజలను దారి మళ్లిస్తున్నాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో కేసీఆర్ ప్రభుత్వ ఘోర వైఫల్యముందని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ(ఎన్డీఎస్ఏ) నివేదిక ఇచ్చిన విషయాన్న గుర్తు చేశారు. దీంతోపాటు రాష్ట్ర విజిలెన్స్ కూడా రిపోర్ట్ ఇచ్చిందన్నారు. గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం లోని మంత్రులు కాళేశ్వరం సందర్శించి వచ్చారన్నారు. అయినప్పటికీ మళ్లీ కాళేశ్వరం సందర్శన, విచారణ పేరుతో ఈ డ్రామాలేందని నిలదీశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్డీఎస్ఏ రూపొందించిన నివేదికలోని అంశాలను మీడియాకు వివరించారు. ఈరోజు సిరిసిల్ల జిల్లా అగ్రహారంలో ప్రజాహిత తొలిదశ యాత్ర ముగిసింది.



2వ పేజీలో...

# కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదిక ఇదిగో..

- కేసీఆర్ ప్రభుత్వ ఘోర వైఫల్యంవల్లే మేడిగడ్డకు ఈ దుస్థితి
- ప్లానింగ్, డిజైన్, ఆపరేషన్ మెయింటెనెన్స్ లో విఫలం
- కనీసం ఏనాడూ తనిఖీలు కూడా చేయలేదు
- రాష్ట్రాన్ని 20 అంశాలపై వివరణ అడిగినా స్పందించలే
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్



2వ పేజీలో...

## వేరుశనగ రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించాలి
### కనీస మద్దతు ధర కల్పించాలి: ఎమ్మెల్సీ కవిత



## లోక్‌సభలో ముగిసిన
# సోనియా శకం

న్యూఢిల్లీ, : గత పాతికేళ్లుగా లోక్‌సభలో అత్యంత క్రియాశీలంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఇప్పుడు రాజ్యసభను ఎంచుకున్నారు. రాజీవ్ మరణానంతరం ఎనిమిదేళ్ల తరువాత కాంగ్రెస్ పార్టీ సంక్షోభంలో ఉన్న సమయంలో ఆమె కాంగ్రెస్ పగ్గాలు చేపట్టారు.. పార్టీని రెండుసార్లు అధికారంలోకి తేవడంలో కీలక పాత్ర పోషించారు.. అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా యూపీఏ ఛైర్‌పర్సన్‌గా రాజకీయాల్లో సోనియా గాంధీ ఎంతో హుందాగా వ్యవహరించారు.

దాదాపు 25 ఏళ్ల పాటు వరుసగా లోక్‌సభ సభ్యురాలిగా పనిచేసిన ఆమె.. త్వరలో రాజ్యసభలో అడుగుపెట్టనున్న వేళ ప్రస్తుతం రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానం గురించి సర్వత్రా చర్చ మొదలైంది. రాజస్థాన్ నుంచి ఖాళీ అవుతున్న మూడు రాజ్యసభ స్థానాలకు ఈ నెల 27న ఎన్నికలు జరగనున్నాయి. అందులో ఒకటి కాంగ్రెస్‌కు దక్కనుంది.

2వ పేజీలో...

ప్రజాహిత యాత్రను ఆశీర్వదించారు. ఈ యాత్ర సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నా పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్దే ప్రధానంగా 7 సంక్షేమ పథకాలకు మాత్రమే ఖర్చు చేసిన నిధుల వివరాలను గ్రామ గ్రామాన వివరించాను. ఒక్క సిరిసిల్ల జిల్లాకు 1408 కోట్ల రూపాయల నిధులిచ్చాం. ఇంత పెద్ద ఎత్తున నిధులు మోదీ ప్రభుత్వం ఇస్తుందని తెలుసుకుని ప్రజలే ఆశ్చర్యపోయారు. కేంద్రం నయాపైసా ఇయ్యలేదు. అభివృద్ధి నిధులన్నీ రాష్ట్రానివేనని కేసీఆర్, కేటీఆర్ ఇన్నాళ్లు చేసిన ప్రచారమంతా ఒట్టిదేనని ప్రజలు గ్రహించారు. బీఆర్ఎస్ మూర్ఖులు కూడా వాస్తవాలు గ్రహించాలి. దేశంతో రాష్ట్రానికి కూడా కేంద్రం నిధులిస్తోంది.. కొత్తేముందని ఇప్పుడు చెబుతున్న బీఆర్ఎస్ నాయకులు తెలంగాణలో గ్రామాల అభివృద్ధికి, ఇండ్ల కోసం మంజూరు చేసిన నిధులను ఎందుకు దారి మళ్లించారో సమాధానం చెప్పాలి. 14, 15 ఆర్థిక సంఘం నిధుల్లో గోల్ మాల్ జరిగింది. మొక్కల పెంపకం కోసం ఇచ్చిన వందల కోట్ల నిధులను దోచుకుతిన్నరని ఇదేమని ప్రశ్నిస్తే... జవాబు చెప్పలేక నాపై దుష్ప్రచారం చేస్తున్నరు. మేం గ్రామాలకిచ్చిన నిధులపై పోస్టర్లు వేస్తే తప్పేంది? స్వయం ప్రకటిత మేధావి ఎందుకు అభ్యంతరం చెబుతున్నారు. మేం పోస్టర్లు వేస్తే మీరు మెడలో బోర్డులు వేసుకుని తిరుగు.. ఎవరు వద్దన్నారు? నన్ను గెలికితే ఊరుకునే ప్రసక్తే లేదు. గచ్చిబౌలిలో రూ.600 కోట్ల విలువ చేసే భూదాన భూములను ఏ విధంగా అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారో, బోయినిపల్లి మండలంలోని నర్సింగాపూర్ లో 20 ఎకరాల సింగిల్ బిట్ ఎట్లా కొన్నారో అన్నీ బయటపెట్టాల్సి వస్తది.కాంగ్రెస్, బీఆర్ఎస్ కాళేశ్వరం, క్రిష్ణా నది నీళ్లపై అసెంబ్లీ వేదికగా డ్రామాలాడుతున్నయ్. ప్రజలకిచ్చిన హామీల అమలుపై మాట్లాడటం లేదు. బీఆర్ఎస్ చేసిన మోసాలను బయటకు రాకుండా ఆ పార్టీ నేతలు కుట్ర



చేస్తున్నరు. కాళేశ్వరం విషయానికొస్తే....నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సందర్శించి గత అక్టోబర్ లో సందర్శించింది. 20 అంశాలపై వివరణ అడిగితే కనీసం రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదు. నవంబర్ 1న కేంద్రం కాళేశ్వరం ప్రాజెక్టుపై నివేదిక రూపొందించి రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. అందులో ఏముందంటే నివేదిక కాపీనీ చూపిస్తూ "నేషనల్ డ్యామ్ సేఫ్టీ యాక్ట్ 2021 నిబంధనలను కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా ఉల్లంచింది. ఇది ఘోర తప్పిదం. రాష్ట్ర ప్రభుత్వ తప్పిదంవల్ల ప్రజల జీవితాలకు, ఆర్థిక వ్యవస్థకు తీవ్రమైన ప్రమాదం కలిగే అవకాశం ఏర్పడింది. మేడిగడ్డ బ్యారేజీలోని ఒక బ్లాక్ లో తలెత్తిన సమస్యవల్ల మొత్తం బ్యారేజీ సక్రమంగా పనిచేయని దుస్థితి నెలకొంది. ఈ సమస్య పరిష్కారమయ్యే వరకు మొత్తం బ్యారేజీని ఉపయోగించడానికి అవకాశమే లేదు.'' అని నివేదికలో పేర్కొన్నారు."బ్యారేజీలోని బ్లాక్ నెంబర్ 7లో నెలకొన్న సమస్య మరమ్మతు చేయడానికి వీలు లేకుండా పోయింది. ఆ బ్లాక్ మొత్తాన్ని పునాదుల నుండి తొలగించి మళ్లీ పునర్ నిర్మించాల్సిందే. ఈ నిర్మాణాన్ని పరిశీలిస్తే... మేడిగడ్డ బ్యారేజీలోని ఇతర బ్లాక్ లు కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. మొత్తం బ్యారేజీనే పునర్ నిర్మించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ పరిస్థితి తీవ్రం కాకముందే బ్యారేజీని పునరుద్ధరించాలి.అంతవరకు రిజర్వాయర్ లో నీటిని నింపకూడదు. పెడచెవిన పెట్టి నీటిని నింపితే పైపింగ్ సమస్య ఏర్పడి ప్రజలకు నీటిని సరఫరా చేయలేని దుస్థితి ఏర్పడుతుంది. కాళేశ్వరంలో ప్రాజెక్టులోని అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు సైతం బలహీనంగా ఉన్నాయి. ఈ బ్యారేజీల్లో సైతం మేడిగడ్డ తరహాలో సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం నెలకొంది. అన్నారం బ్యారేజీ దిగువన బాయిలింగ్ సమస్య సంకేతాలు కనిపిస్తున్నాయన్నారు

ప్రయత్నించాను. పెరుగుతున్న నా వయసు, ప్రస్తుత నా ఆరోగ్య పరిస్థితి కారణంగా నేను వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకొంటున్నాను. ఈ విషయం నాకు బాధ కలిగించినా.. నా మనసు మీతోనే ఉంటుంది. ఇప్పటివరకు అనేక విధాలుగా మా కుటుంబానికి అండగా నిలిచిన మీరంతా రాబోయే రోజుల్లోనూ ఇదే రీతిన మాకు అండగా నిలుస్తారని నాకు తెలుసు. త్వరలోనే వచ్చి మిమ్మల్ని తప్పక కలుస్తాను' అని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రస్తుతం సోనియా ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ రాయబరేలీ నుంచి వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఆమె కుమార్తె, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ పోటీ చేయనున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే

సిమెంట్స్, రాయ్‌బరేలీ టెక్స్‌టైల్ మిల్లు, స్పిన్నింగ్ మిల్లు వంటి అనేక ప్రభుత్వ, ప్రైవేటు పరిశ్రమలు, సంస్థలను ఏర్పాటు చేయడంతో ఆమెను రాయబరేలీ వాసులు గుండెల్లో పెట్టుకుంటూ వచ్చారు. 1952లో ఫిరోజ్‌గాంధీ, 1967, 1971 లో ఇందిరాగాంధీ ఇక్కడి నుంచి ఎన్నికయ్యారు. 1977లో ఇందిరా గాంధీ.. రాజ్ నారాయణ్ యాదవ్ చేతిలో పరాజయం పాలైనా 1991 ఎన్నికల వరకు కాంగ్రెస్ అభ్యర్థులు ఈ సీటును నిలబెట్టుకుంటూ వచ్చారు. ఈ స్థానంలో 1996, 1998 ఎన్నికల్లో మాత్రమే ఈ స్థానంలో భాజపా గెలిచింది. 2004 నుంచి నేటి వరకు సోనియా గాంధీ ఈ స్థానాన్ని నిలబెట్టుకుంటూనే వచ్చారు.

# కాళేశ్వరం పై కాగ్ నివేదిక

ప్రాజెక్ట్ అంచనాలన్నిటికీ కలిపి ప్రభుత్వం ఓకేసారి అనుమతి ఇవ్వలేదు.విడతల వారీగా ఒక్కో పనికీ విడివిడిగా అనుమతులు జారీ చేశారు. 2022 మార్చి నాటికి మొత్తం రూ.లక్షా 10వేల 248 కోట్లు అనుమతులు ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం నిధులను ఎలా సమకూర్చుకున్నారో. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులు లేవని కాగ్ పేర్కోంది. ప్రాజెక్ట్ నిధులు సమకూర్చు కోవడం కోసం కేఐసిసిఎల్ ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలతో కేఐసిసిఎలకద్వారా రూ.87,449 కోట్ల రుణాలు సమీకరించారు. ఆ రుణాలపై ఏటా 7.8 శాతం నుండి 10.9 శాతం వడ్డీ చెల్లించాల్సి వస్తుంది. కొమరవెల్లి మల్లన్న సాగర్ ప్రాజెక్టు ప్రతిపాదించిన ప్రదేశం అనుకూలంగా లేదు. ప్రాజెక్ట్ నిర్మించే ప్రదేశంలో డీప్ సీటెడ్ వెర్టికల్ ఫాల్ట్ ఉందని ఎన్జీఆర్ఐ అధ్యయంలో పేర్కోంది.భూకంపాలపై లోతైన అధ్యయానాలేవి నిర్వహించకుండానే మల్లన్న సాగర్ నిర్మించారు. 50టీఎంసీల సామర్థ్యంతో రూ.6వేల126 కోట్లతో మల్లన్న సాగర్ నిర్మించారు. అంతరాష్ట్ర సమస్యలు..నిల్వ సామర్థ్యంపై సరైన అధ్యయనం చేయలేదు.

మొదటిపేజీ తరువాయి...

కాళేశ్వరం బీపీఆర్ తయారు చేసిన వ్యాప్కోస్ పని తీరులో లోపాలు ఉన్నాయి. కాళేశ్వరం వ్యయం భారీగా పెరిగిన ప్పటికీ ప్రయోజనాల్లో అదనపు పెరుగుదల లేదు. విద్యుత్ వినియో గానికి ఏటా రూ.3,555 అదనపు వ్యయం పెరిగింది. రీ ఇంజినీరిం గ్, మార్పుల వల్ల అప్పటికే చేసిన కొన్ని పనులు ఉపయోగం లేకుండా పోయాయి. రీ ఇంజినీరింగ్, మార్పుల వల్ల రూ.765 కోట్ల నష్టం వాటిల్లింది. పనుల అప్పగింతలో నీటిపారుదల శాఖ తొందరపాటు ప్రదర్శించింది. డీపీఆర్ ఆమోదానికి ముందే రూ.25వేల కోట్ల విలువైన 17 పనులు అప్పగించారు. – డీపీఆర్ ఆమోదం తర్వాత కూడా ప్రాజెక్ట్ పనుల్లో మార్పులు చేశారు. అవసరం లేకున్నా కాళేశ్వరం మూడో టీఎంసీ పనులు చేపట్టారు. అదనపు టీఎంసీ వల్ల రూ.25వేల కోట్ల అదనపు వ్యయం అయింది. కాళేశ్వరం 56 పనుల్లో 13 పూర్తి అయ్యాయి. కాళేశ్వరంపై ఆదాయం లేదు కాబట్టి రుణాలు చెల్లింపు కష్టంమని కాగ్ వ్యాఖ్యానించింది. కాళేశ్వరం ప్రభావం బడ్జెట్ పై పడుతుందని కాగ్ పేర్కోంది.

# లోక్‌సభలో ముగిసిన సోనియా శకం

మొదటిపేజీ తరువాయి...

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో ఈ స్థానానికి ఎన్నిక జరుగుతోంది. ఈ స్థానం నుంచి సోనియా గాంధీ రాజ్యసభకు వెళుతున్నారు. బుధవారం నామినేషన్ వేశారు. నెహ్రూ కుటుంబంలో ఇందిరాగాంధీ తర్వాత రాజ్యసభకు వెళ్తున్న రెండో కుటుంబ సభ్యురాలిగా కూడా సోనియా గాంధీ నిలవబోతున్నారు. 15 రాష్ట్రాల్లోని 56 రాజ్యసభ సీట్లకు జరుగుతున్న ఈ ఎన్నికల పోలింగ్ ఫిబ్రవరి 27న జరగనుంది. మరోవైపు ఇప్పటివరకూ యూపీలోని రాయ్ బరేలీ సీటు నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలిచిన సోనియా ఈసారి రాజ్యసభను ఎంచుకోవడంతో ఆ స్థానంలో ఆమె కుమార్తె ప్రియాంక గాంధీ బరిలోకి దిగే అవకాశం ఉంది. సోనియా 1999లో తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో ఉత్తర్‌ప్రదేశ్‌లోని అమేఠీ, కర్ణాటకలోని బళ్లారి లోక్‌సభ స్థానాల నుంచి ఏకకాలంలో పోటీ చేసి రెండింటా గెలుపొందారు. అమేఠీ స్థానాన్ని నిలబెట్టుకున్నారు. 2004 ఎన్నికల్లో పార్టీ కంచుకోటగా ఉన్న రాయ్‌బరేలీకి మారారు. అప్పటి నుంచి లోక్‌సభకు ఎన్నికవుతూ వచ్చారు. అమేఠీలో రాహుల్ గాంధీ ఓటమి చవిచూసినా.. సోనియా మాత్రం తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. 2004, 2009 సార్వత్రిక ఎన్నికల్లో యూపీఏ కూటమిని అధికారంలోకి తీసుకురావడంలో సోనియా గాంధీ కీలక భూమిక పోషించారు. ఆ సమయంలో ప్రధాని పదవిని చేపట్టేందుకు అవకాశం ఉన్నప్పటికీ.. విపక్షాలకు ఆయుధం (ఇటలీ పౌరురాలు) కాకూడదన్న ఉద్దేశంతో పార్టీ వ్యవహారాలకే పరిమితమయ్యారు. గాంధీ కుటుంబం నుంచి వారసులుగా రాహుల్ గాంధీ మాత్రమే ప్రస్తుతం ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నారు. 2019 ఎన్నికల్లో అమేఠీ నుంచి ఓటమి చవిచూసిన రాహుల్.. ప్రస్తుతం కేరళలోని వయనాడ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరోవైపు పార్టీ పదవుల్లో కొనసాగుతున్నప్పటికీ. ప్రియాంక గాంధీ మాత్రం ఇప్పటివరకు ఎన్నికల బరిలో నిలవలేదు. ఆమె రాజకీయ రంగ ప్రవేశంపై ఎప్పటికప్పుడు ప్రచారం జరిగినా.. అవేవీ కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు సోనియా గాంధీ రాజ్యసభకు వెళుతున్న వేళ.. ప్రియాంక గాంధీ పొలిటికల్ ఎంట్రీపై ఊహాగానాలు జోరందుకున్నాయి. రాయ్‌బరేలీ నుంచి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బరిలో నిలిచే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలు వెలువడుతు న్నాయి. మరోవైపు వయోభారం, అనారోగ్య కారణాల రీత్యా సోనియాగాంధీ లోక్‌సభ సీటును వదులుకుంటున్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాయ్‌బరేలీ నుంచి ప్రియాంక పోటీ విషయంలో కాంగ్రెస్ పార్టీ త్వరలో నిర్ణయం ప్రకటించనుంది.

# వేరుశనగ రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఆ పంటకు కనీస మద్ధతు ధర కల్పించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. గురువారం కౌన్సిల్‌లో ఈ అంశాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేకంగా ప్రస్తావించారు. సీఎం సొంత జిల్లా అయిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న జడ్చర్ల, అచ్చంపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్లలో వేరశనగ రైతులు తీవ్ర ఆందోళన చేస్తున్నారని తెలిపారు. ఆ పంటకు క్వింటాలుకు రూ.6377 కనీస మద్ధతు ధర ఉండగా..వ్యాపారస్తులు సిండికేట్ అయ్యి రూ.5 వేలలోపు కొనుగోలు చేస్తున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు. రైతులను వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పంటలకు కనీస మద్ధతు ధర కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. వేరుశనగ పంటకే కాకుండా అన్ని పంటలకు కనీస మద్ధతు ధర కంటే తక్కువ ధర ఉంటే రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందని, కాబట్టి కనీస మద్ధతు ధర కల్పిస్తారా లేదా బోనస్ ఇస్తారా అన్న విషయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. మరోవైపు చివాలయం ప్రాంగణం లో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ఈ అంశాన్ని సభలో లేవనెత్తడానికి శాసనమండలి చైర్మన్ అనుమతి కోరారు. సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఆ స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సరికాదన్నారు. దేశానికి చేసిన సేవల రీత్యా రాజీవ్ గాంధీ పట్ల మాకు అపారమైన గౌరవం ఉంది. కానీ, తెలంగాణ తల్లి తెలంగాణకు అత్యంత ముఖ్యం. రాష్ట్ర సాంస్కృతిక వారసత్వాన్ని ప్రభుత్వం గౌరవించి తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# రాజ్యసభకు వద్దిరాజు రవిచంద్ర నామినేషన్ దాఖలు

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15:రాజ్యసభ స్థానానికి జరిగే ఎన్నికల కోసం వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ అభ్యర్థిగా గురువారం నామినేషన్ దాఖలు చేశారు. రాజ్యసభకు మరోసారి వద్దిరాజు రవిచంద్ర పేరును బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బుధవారం ఖరారు చేయడంతో ఆయన నామినేషన్ వేశారు. నామినేషన్ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. వద్దిరాజు రవిచంద్ర ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఆయన పదవీకాలం వచ్చే ఏప్రిల్‌లో ముగియనున్నది. మొదటి దఫాలో దాదాపు రెండేళ్లు సభ్యుడిగా కొనసాగారు. 2022లో అప్పటి బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీ ఆయనను రాజ్యసభకు నామినేట్ చేసింది. ప్రస్తుతం పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఇటీవల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 27న రాజ్యసభ ఎన్నికలకు పోలింగ్ జరుగనున్నది. పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరోసారి ఆయనకు రాజ్యసభకు పంపాలని నిర్ణయించారు.

## తండాల్లో బీటీ రోడ్లు నిర్మిస్తాం

మొదటిపేజీ తరువాయి...

సాంఘిక సమానత్వం కావాలని ఆకాంక్షించారు. బంజారాలు ఆర్థికంగా ఎదగాలని కోరుకున్నారు. కర్ణాటకలోని శివమొగ్గ జిల్లాలోని గడ్డమాంగలూరు గ్రామానికి చెందిన రామావత్ భీమా నాయక్, ధర్మిణి దంపతుల తొలిసంతానం సంత్ సేవాలాల్ మహరాజ్. ఆయన 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా గుత్తి బళ్లారిలోని గుత్తి రాంజీనాయక్ తండాలో జన్మించారు. సేవాలాల్ చిన్నతనం నుంచి భక్తి భవాలు కలిగి ఉన్నారు. గిరిజనులను ఏకం చేసేందుకు జాతి సన్మార్గంలో పయనించేలా ఆధ్యాత్మిక ప్రచారం నిర్వహించారు. సేవాలాల్ మహరాజ్ మహిమలను నవాబ్ ఉస్మాన్ పాషా నమ్మారట. అందుకే హైదరాబాద్ లో కొంత ప్రాంతాన్ని ఇచ్చారని అంటారు. అదే నేటి బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ అని చెబుతుంటారు. అలా బోధనలు చేస్తూ సేవాలాల్ మహరాజ్ మహారాష్ట్రలోని రాయగాడ్ జిల్లాలో సమాధి అయ్యారు. సేవాలాల్ మహరాజ్ సమాధి రాయగాడ్ బంజారాల పుణ్యక్షేత్రంగా పేరుపొందింది. ఈ ప్రాంతాన్ని పౌరఘడ్, సేవాఘడ్‌గా పిలుస్తారు. ప్రతి తండాలో తప్పనిసరిగా సేవాలాల్ మహరాజ్ మందిరాన్ని నిర్మించికున్నారు. ఆ మహనీయుడు చూపిన మార్గంలో గిరిజనులు పయనిస్తున్నారు.

## హెూం గార్డు కుటుంబానికి రూ. కోటి పరిహారం ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి...

ఇలా కుట్రలు చేయడం కేసిఆర్?కు తగదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఫైర్ అయ్యారు. అధికారం పోయినా బీఆర్ఎస్ నాయకులకు అహంకారం తగ్గలేదని వందలాది కార్లతో ర్యాలీలు పెట్టి ఓ నిరుపేద హెూగాంర్డు ప్రాణం తీయడం ఎంత వరకు సబబని నిలదీశారు. చనిపోయిన హెూంగార్డుకు వ్యక్తిగతంగా రెండు లక్షల ఆర్థిక సహాయం చేసిన మంత్రి కోమటిరెడ్డి.. ప్రభుత్వం తరఫున ఆయన భార్యకు ఉద్యోగం, వారి పిల్లల చదువులు పూర్తయ్యే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జీ.ఓ.నెం. 46 పెట్టి నల్గొండ యువత పొట్టగొట్టిన కేసీఆర్.. సభ పెట్టి ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా కేసీఆర్ అండ్ కో తమ స్వార్థ రాజకీయాలకు అమాయకులను బలితీసుకోవడం మానుకొని.. హెూంగార్డు కుటుంబానికి తక్షణం కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# సోషల్ మీడియాలో గుర్తు తెలియని వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ



సిరిసిల్ల యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: విద్యార్థులు సోషల్ మీడియా కి దూరంగా ఉండాలని, సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులు పంపే సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రస్తుతం యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. గురువారం గంభీరావుపేటలోని కేజీ టు పీజీ ఆవరణలో షీ టీం అధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఉమెన్ సేఫ్టీ మహిళల రక్షణ చట్టాల గురించి ర్యాగింగ్ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై సోషల్ మీడియా సైబర్ నేరాలు గంజాయిలపై ఏర్పటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు,విద్యార్థినులు వేధింపుల నుండి బయట పడేందుకు ధైర్యంగా ముందుకు వెళ్ళడమే మార్గామని,విద్యార్థినిలు పోకిరీల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వేదింపులకు సంబందించి ఏదైనా చిన్న సంఘటన జరిగిన వెంటనే ఇంట్లో తల్లిదండ్రులకు గానీ టీచర్స్ కు గానీ తెలియజేయాలని ఎవరైనా తమ పట్ల చిన్న తప్పు చేసేందుకు ప్రయత్నిస్తున్న ముందుగానే గుర్తించి అలాంటి వారిని దూరంగా ఉంచాలన్నారు జిల్లాలో మహిళలు, బాలికలపై జరుగుతున్న నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటు చేసిన షీ టీమ్ విద్యా సంస్థలు, బస్టాండ్ లు, మహిళలు పని చేసే ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాల్లో మఫ్టీలో డ్రెస్ లలో నిరంతరం పోకిరీలపై నిఘా ఉంచుతూ మహిళా చట్టాలపై వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంద తెలిపారు. ఎస్పీ వెంట డిఎస్పీ ఉదయ్ రెడ్డి, సి.ఐ శశిధర్ రెడ్డి, ఎస్.ఐ రామ్మోహన్ , షీ టీం ఏ.ఎస్.ఐ ప్రమీల సిబ్బంది ప్రియాంక, రమదేవి శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉన్నారు.

## మే 17వ తేదీన పాలిసెట్ రాతపరీక్ష
## టీఎస్ పాలిసెట్-2024 నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: టీఎస్ పాలిసెట్-2024 నోటిఫికేషన్ విడుదలైంది. 2024-25 విద్యాసంవత్సరానికి గానూ ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్, టెక్నాలజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కోసం పాలిటెక్నిక్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఎస్ఎస్‌సీ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులు లేదా ప్రస్తుతం పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పాలిసెట్ రాతపరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుల స్వీకరణ గురువారం నుంచి ప్రారంభమైంది. దరఖాస్తులకు చివరి తేదీ ఏప్రిల్ 22. ఎస్సీ, ఎస్టీలు రూ. 250, ఇతరులు రూ. 500 చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. రూ. 100 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 24 లోపు, రూ. 300 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 26వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవచ్చు. మే 17వ తేదీన పాలిసెట్ రాతపరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష నిర్వహించిన 12 రోజులకు ఫలితాలను వెల్లడించనున్నారు.

మనుస్మృతి మానసిక చట్టాలను అమలు చేస్తున్నారు. దీంతో కులం భారతదేశంలో క్యాన్సర్ కంటే ప్రమాదకరమైన జబ్బుగా మారింది. కులం కట్టుబాట్లను తొలగించడానికి దేశంలో అనేక ఆలోచనలు, ప్రణాళికలు రూపొందించబడ్డాయి. కుల నిర్మూలన జరగాలని కలలుకన్న వారి ఆశయాలు నేటికీ నెరవేరలేదు. జ్యోతిబా పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కమ్యూనిస్టులు, నాస్తికవాదులు?కుల నిర్మూలనకు అనేక త్యాగాలు చేశారు. కుల వ్యవస్థ కొనసాగింపు వివాహ వ్యవస్థలోనే దాగి ఉందని గ్రహించారు. కుల నిర్మూలన జరగాలని భారత రాజ్యాంగం నిర్దేశిరచుకున్నది. కుల నిర్మూలనకు కులాంతర వివాహాలు ఓ మెట్టులాగా ఉంటాయని భావించింది. కులాంతర వివాహాలను చేసుకున్న వారిని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం కొన్ని పారితోషకాలు కూడా ఇస్తున్నది. అందుకే ఆ రోజుల్లోనే జ్యోతిబా పూలే పూజారి లేని అభ్యుదయ వివాహాలను పూలదండలు మార్చడం ద్వారా జరిపించారు. వారి అడుగుజాడల్లో నేటి పౌర సమాజం అభ్యుదయ వివాహాలను ప్రోత్సహించే సామాజిక బాధ్యతను గుర్తించాల్సిన అవసరం ఉంది. వివాహానికి 21 ఏళ్లు నిండిన యువకుడు, 18 ఏళు నిండిన యువతి ఉంటే చాలు. కులమేదైనా, మతమేదైనా, ప్రాంతమేదైనా, భాష వేరైనా, దేశం వేరైనా ప్రేమించుకొని జీవిత భాగస్వాములుగా వుండే హక్కును రాజ్యాంగం కల్పించింది. వివాహానికి ముందు చూడాల్సింది కులం, మతం కాదు. అస్తులు అంతస్తులు అంతకన్నా కాదు. కట్నాలు, డబ్బులు అవసరమే లేదు, గుణం గొప్పదై ఉండాలి. మతం కంటే మానవత్వం ఉండాలి. మ్లలె పువ్వు లాంటి మనసు, కష్టసుఖాల్లో ఒకరికొకరు కంటికి రెప్పలా కాపాడుకోగలరా అనే ఆత్మవిశ్వాసం ఉండాలి. జీవిత కాలం కలిసి ఉండడానికి జీవనోపాధి తప్పనిసరి. రెండు మనసులు కలిసి మానసిక ఐక్యత సాధించిన వ్యక్తులు కేవలం కులం కారణంగా దూరం కాకూడదు. పరస్పరం చర్చించుకుని వాటిపై అంగీకారం కుదిరితే ఆదర్శ వివాహం చేసుకోవడానికి అభ్యంతరం ఉండకూడదు. ఏ అర్హతలు లేకపోయినా పర్వాలేదు కానీ, మా కులం వాడైతే చాలు. అది బాల్యవివాహమైనా లక్షల రూపాయల కట్నాలు పోసైనా, మా కులం వాడికే ఇచ్చి వివాహం చేస్తాను. మా కులం కానివాడిని ప్రేమిస్తే ఊరుకోం, అవసరమైతే కన్నబిడ్డనైనా కడతేరుస్తాం అనే వారున్న సమాజమిది. తమ కూతురు తక్కువ కులం వాడిని ప్రేమించి పెళ్లి చేసుకున్నదని, తన అల్లుడిని సుపారీ ఇచ్చి నరికి చంపుతున్నటువంటి ఉదంతాలను కళ్లారా చూస్తున్నాం. ప్రేమికులపై ఎందుకింత కుల, మత విద్వేషాలు? నేడు దేశంలో కుల దురహంకార హత్యలు పెరిగిపోయాయి. అధిపత్య కులరక్కసి విషపు నాగులాగా బుసలు కొడుతున్నప్పుడు కుల దురహంకార హత్యలు పెచ్చరిల్లుతున్నాయి. సమాజాభివృద్ధిని కాంక్షించే సామాజిక ప్రజా సంఘాలు, కమ్యూనిస్టు పార్టీలు అభ్యుదయ వివాహాలకు అండగా నిలుస్తున్నప్పటికీ మెజారిటీ సమాజం మనువాద కుల సంస్కృతి అడ్డుగోడల్ని ఛేదించలేకపోతున్నది. ఇది మారాల్సిన అవసరం ఉన్నది. రాజకీయ పార్టీలు కూడా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. ప్రేమించుకున్న వారిని చేరదీసి ఆదర్శ వివాహాలను జరిపించాలి. కుల, మతాంతర పెళ్లిళ్లను ప్రోత్సహించడం కోసం ఎన్నికల మ్యానిఫెస్టోలో చేర్చాలి. కుల దురహంకారుల పంచన చేరి ప్రేమికులను దూరం చేయరాదు. కుల దురహంకార హత్యలు, దాడుల తర్వాత ప్రేమికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పోలీస్ స్టేషన్లకు వెళ్లి తమకు రక్షణ కల్పించాలని దరఖాస్తులు పెట్టుకుంటున్నారు. వారికి రక్షణ కల్పించాలి. వారి అర్హతను బట్టి ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాధాన్యతనివ్వాలి. ఇంటి స్థలం ఇచ్చి ఇల్లునిర్మించి ఇవ్వాలి. వారి పిల్లల చదువులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. అనేక జీవోలు ఉన్నప్పటికీ అవేవీ అమలుకు నోచుకోవటం లేదు. రాజస్థాన్ ప్రభుత్వం కులాంతర వివాహితుల ప్రత్యేక రక్షణ చట్టం చేస్తూ అసెంబ్లీ తీర్మానించింది. మన తెలుగు రాష్ట్రాలలోనూ అసెంబ్లీ చట్టం చేయాలి. పోలీసు వైఖరిలో కూడా తీవ్రమైన మార్పులు రావాల్సి ఉంది. కేవలం వయసు మాత్రమే గీటురాయిగా పరిగణించి అలాంటి వివాహాలను పోలీస్ స్టేషన్‌లోనే జరిపించి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించాలి. దాడులకు, దౌర్జన్యాలకు చోటు లేకుండా కుల దురహంకార హత్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. సమాజ అభ్యుదయం కాంక్షించే అన్ని రాజకీయ పార్టీలు వారి పార్టీలో ప్రతి ఏటా ఎన్ని కులాంతర వివాహాలు జరిపించారో శ్వేతపత్రం విడుదల చేయాలి. అభ్యుదయ వివాహాలు మన దేశ భవిష్యత్తుకు దోహదం చేస్తాయి. కులరహిత భారత్‌గా రూపుదిద్దుకోవటానికి మొట్టమొదటి మెట్టుగా ఉంటాయి. కులాంతర వివాహం చేసుకున్న దంపతులకు అండగా నిలవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన, పౌర సమాజంపైనా ఉంది.

పార్టీ కొంత వీక్?గా ఉందో ఆ నియోజకవర్గలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఉమ్మడి మెదక్ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీకి కంచుకోట. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూడా మొత్తం 10 నియోజకవర్గలకుగాను 7 నియోజకవర్గల్లో బీఆర్‌ఎస్ గెలించింది. అయితే వచ్చే ఎంపీ ఎన్నికల్లో ఎలాగైనా ఈ జిల్లాలో తమ సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ ఇప్పటి నుండే పావులు కదుపుతోంది. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో బీఆర్‌ఎస్ పార్టీకి కంచుకోటగా ఉన్న సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక అసెంబ్లీ సెగ్మెంట్లపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. మెదక్ పార్లమెంట్ స్థానాన్నికైవసం చేసుకోవాలంటే ఈ మూడు సెగ్మెంట్లలో అధిక ఓట్లు సాధించేందుకు పావులు కదుపుతోంది. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ మూడు సెగ్మెంట్లలో కాంగ్రెస్ అభ్యర్థులకు మొత్తం 80 వేల ఓట్లు మాత్రమే రావడం వల్ల రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రభావం చూపుతుందనే విషయాన్ని ముందుగానే గుర్తించారు కాంగ్రెస్ పార్టీ నేతలు.ఇక మెదక్ పార్లమెంట్ పరిధిలో మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి, పటాన్ చెరు, సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక అసెంబ్లీ స్థానాలున్నాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ మినహా ఆరు స్థానాల్ని బీఆర్‌ఎస్ గెలుచుకుంది. మెదక్, సంగారెడ్డి, నర్సాపూర్, పటాన్చెరు స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు గణనీయంగా ఓట్లు పడ్డా మిగిలిన మూడు చోట్ల నామమాత్రంగానే ఓట్లు గజ్వేల్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో పార్లమెంటు ఎన్నికల్లో దాదాపు రెండు లక్షలపై చిలుకు ఓట్లు పొందాలనే లక్ష్యంతో కాంగ్రెస్ నేతలు ముందుకు సాగుతున్నారు. గత ఏడాది నవంబర్?లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు స్థానాలను కలుపుకుని కాంగ్రెస్ అభ్యర్థులకు 80,905 ఓట్లు పోలైతే బీఆర్‌ఎస్ అభ్యర్థులకు 3,14,755 ఓట్లు పోలయ్యాయి. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు పోలైన ఓట్లతో పాటు అదనంగా మరో రెండు లక్షల ఓట్లు సాధించాలనే లక్ష్యంగా కాంగ్రెస్ నేతలు వ్యూహాలు రూపొందిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీనేతలు కలిసిమెలసి లేకపోవడం వల్లే పార్టీ నష్టపోయింది అని, ఎంపీ ఎన్నికల్లో కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తే ఇబ్బందులు తప్పవు అని భావిస్తోంది. దీనికి తోడు ఉమ్మడి మెదక్ జిల్లా అంటే కేసీఆర్, హరీష్ రావు అడ్డ అని, ఎంపీ ఎన్నికల బాధ్యత మొత్తం ఇక్కడ హరీష్ రావు చూసుకుంటున్నారని ప్రచారం ఉంది. అందుకే కాంగ్రెస్ నేతలు ఎప్పుడు అలెర్ట్?గా ఉండాలి అని సూచనలు చేస్తున్నారట సీనియర్లు నాయకులు. మరో వైపు కింద స్థాయి లీడర్లలో ఐకమత్యం లేకపోతే అధిష్టానం ఎన్ని ప్లాన్లు వేసిన లాభం లేదని భావిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఈ మూడు నియోజకవర్గల పై కాంగ్రెస్ పార్టీ వేస్తున్న ప్లాన్ ఎంత వరకు సక్సెస్ అవుతుందో చూడాలి అని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

ఆధారంగా పోలీసులు కేసు ఛేదించినట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే.. గతేడాది డిసెంబరు 15న రహమత్‌నగర్‌కు చెందిన కన్నె విజయ హత్యకు గురైంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతో దర్యాప్తు సవాల్‌గా మారింది. కాజీపేట ఇన్‌స్పెక్టర్ సార్ల రాజు దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టి విజయ కుటుంబ సభ్యులను, కాలనీవాసులను, వలస కూలీలను విచారించారు. సుమారు కాల్ డేటా ద్వారా 60 వేల ఫోన్ కాల్స్‌ను పరిశీలించినా ఒక్క ఆధారం లభించలేదు. చివరికి హతురాలి ఇంటి సమీపంలో నివాసం ఉంటున్న ఓ మహిళ ఇంట్లో లభించిన రక్తపు మరకల ఆధారంగా విచారణ చేసి, ఆమెనే హత్య చేసినట్లు గుర్తించారని తెలిసింది. కన్నె విజయ కుటుంబ సభ్యురాలిపై సమీపంలో నివాసం ఉంటున్న మహిళ నిందలు వేయడంతో గొడవలు జరిగాయి. ఆమెతో పాటు మరో ఇద్దరితో విజయ ఘర్షణ పడ్డారు. మరుసటి రోజే విజయ హత్యకు గురయ్యారు. నిందలు వేసిన మహిళ తన ఇంట్లోనే విజయను తీవ్రంగా కొట్టి చంపి, ఆధారాలు లభించకుండా మృతదేహాన్ని నీళ్లతో కడిగి హతురాలి ఇంటి ముందు పడేసి కుటుంబ సభ్యులపై అనుమానం వచ్చేలా చేసినట్లు సమాచారం.

## తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ చేతుల మీదుగా రైల్వే స్టేషన్ కు భూమి పూజ







హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: అంతకు ముందు కొమురవెల్లి మల్లికార్జునస్వామి వారిని దర్శించుకున్నమధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డా. మోహన్ యాదవ్.మరియు కేంద్ర సంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిశాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి.ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికిన ఆలయ అధికారులు మరియు పూజారులు. పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం ఆలయనీ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ముఖ మండపంలో పట్నం వేసి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం కమాన్ సమీపంలో ఉన్నరైల్వే స్టేషన్ కు ఏర్పాటుచేసిన స్థలానికి చేరుకొని భూమి పూజ చేశారు అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ కొత్తపల్లి మనోహరాబాద్ నుంచి సిద్దిపేటకు ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాలతో రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చొరవతో మల్లన్న పాదాల చెంత రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు 250 కోట్ల రూపాయలతో స్టేషన్ నిర్మిస్తున్నామని నిత్యం మల్లన్నకు వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారని వారి దశాబ్దాల కల నెరవేర్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఎప్పటికీ రుణపడి ఉంటామని బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని ఎన్ని ప్రతిపాదనలు చేసిన కూడా సహకరించలేదని గతంలో సిద్దిపేట కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైను ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా ప్రారంభించారని అన్నారు ప్రతి రైల్వేస్టేషన్లో ఫ్రీ వైఫై ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు నాంపల్లి రైల్వే స్టేషన్ ని 1350 కోట్లతో చర్లపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న స్టేషన్ ను 1250 కోట్లతో వచ్చే మార్చిలోగా పూర్తి చేస్తామని 250 కోట్లు ఉన్న రైల్వే బడ్జెట్ను 6000 కోట్లకు పెంచిందని 26 కోట్లతో త్రిబుల్ అర్ అర్ అర్ కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు అనంతరం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాన నరేంద్ర మోడీ దేశంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన వ్యక్తి అని ప్రపంచం గర్వించదగ్గ యూపీలో రామ మందిరాన్ని నిర్మించారని రానున్న రోజుల్లో ప్రధాని అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా ఎదుగుతాడని రానున్న ఎన్నికల్లో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు గంగాటి మోహన్ రెడ్డి జనగామ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అరుట్ల దశమంత రెడ్డి సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్ దక్షిణ మధ్య రైల్వే జిఎం అరుణ్ జైన్ అధికారులు లోకేష్ మిశ్రా బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన ఆలయ చైర్మన్ కొమురవెల్లి మల్లన్న చైర్మన్ లక్ష్మారెడ్డి డైరెక్టర్లు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు మల్లన్న ఆలయానికి నిధులు సమకూర్చాలని మల్లన్న ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మేడికుంట శ్రీనివాస్ లింగంపల్లి శ్రీనివాస్ ముస్తాల దామోదర్ అల్లం శ్రీనివాస్ చిరుముల్లా నరసింహులు నాయకులు మహదేవుని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్రపైనే మూడు పార్టీల దృష్టి

విశాఖపట్టణం యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: ఐదు రోజుల క్రితం జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు ఉమ్మడి విశాఖ జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో పర్యటన ప్రారంభించి అధికార పార్టీ శాసనసభ్యులను టార్గెట్ చేశారు. నియోజకవర్గాల వారీగా సమస్యలను ఏకరువు పెట్టారు. అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ స్థానాల వారీగా ఆయన సమీక్ష సమావేశాలు పెట్టి అధికారి పార్టీ అవినీతి, అక్రమాలు, పెండింగ్ ప్రాజెక్టులపై విమర్శలు గుప్పించారు. ఆయన పర్యటన సాగుతుండగానే పీసీసీ అధ్యక్షురాలు షర్మిల తుని, నర్సీపట్నం, చింతపల్లి నియోజక వర్గాల్లో సభలు నిర్వహించి అధికార పార్టీని, పార్టీ అధినేత అయిన తన అన్నను ఒక రేంజ్‌లో ఆడుకొన్నారు. తునిలో అయితే అక్కడి శాసనసభ్యుడి పేరు తాడిశెట్టి రాజా కాదని, ‘అనుభవించు రాజా’ అని ర్యాంగింగ్ చేశారు. మందు, ముక్క జూదం లేకపోతే ఆయనకు పూట గడవదని, చేయని అవినీతి లేదని ఘాటుగా విమర్శించారు. నర్సీపట్నం, చింతపల్లి నియోజకవర్గాలలో భారీగా జరిగిన షర్మిల సభల తర్వాత కాంగ్రెస్ అభ్యర్థులు అక్కడ గెలవక పోయినా వైఎస్సార్ కాంగ్రెస్ విజయావకాశాలను గండి కొట్టడం ఖాయమని తేలిపోయింది.ఇక వీరిద్దరి పర్యటనలు పూర్తి కాగానే శంఖారావం అంటూ తెలుగుదేశం యువ నేత నారా లోకేశ్ ఇచ్ఛాపురం నుంచి యాత్ర ప్రారంభించి రోజుకు మూడు నియోజక వర్గాలలో అధికార పార్టీ దుమ్ము దులుపుతున్నారు. ‘యువగళం’ పాదయాత్రలో కవర్ చేయని నియోజక వర్గాల కోసం ఆయన ‘శంఖారావం’ ప్రారంభించారు. శ్రీకాకుళం జిల్లాలో అధికార పార్టీకి కాస్త అనుకూలమనే ప్రచారం జరిగిన పలాస, నరసన్నపేటలలో లోకేశ్‌కు లభించిన ప్రజాదరణ చూసిన తర్వాత అధికార వైఎస్సార్ కాంగ్రెస్ నేతలే కలవరపడుతున్నారు. నియోజకవర్గ స్థాయిలో లోకేష్ నిర్వహిస్తున్న సభలకు వేల సంఖ్యలో జనం తరలి రావడం, ప్రసంగాలు కూడా స్థానిక శాసనసభ్యుల అవినీతి, అక్రమాలపైనే ఉండడం తెలుగుదేశం శిబిరంలో ఉత్సాహాన్ని నింపుతుంది. ప్రతి నియోజక వర్గంలోనూ ఆ నియోజక వర్గ జనసేన ఇన్‌చార్జిని ఆవేదిక మీదకు పిలవడంతో పాటు ఆయనతో మాట్లాడించడం ద్వారా లోకేష్ జనసైనికులు దూరం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.లోకేష్, షర్మిల, నాగబాబుల సభలకు మంచి స్పందన రావడం.. మరోపక్క అధికార పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు స్పందన లేకపోవడం కూడా వైఎస్సార్ కాంగ్రెస్ నేతలను కలవరపరుస్తోంది. ప్రతిపక్షాలు ఆరోపణలు, విమర్శలతో చెలరేగిపోతుంటే అధికార పార్టీ నేతలు ‘యాత్ర-2’ సినిమా టికెట్ల పంపిణీ, ‘ఆడుదాం ఆంధ్రా’ ఏర్పాట్లు, జనసమీకరణతో కాలక్షేపం చేస్తున్నారు. వీటన్నింటికీ మించి అధికార పార్టీకి చెందిన మెజారిటీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు తమకు టికెట్ వస్తుందో రాదో అన్న సంశయంతో ధైర్యంగా కార్యక్రమాలను నిర్వహించడం, ప్రతిపక్షాలపై విరుచుకుపడడం వంటి పనులు చేయలేకపోతున్నారు. ఇక్కడ టికెట్ రాక పోతే మరోపార్టీ వైపుచూడాలనే ఆలోచన వారిని కట్టి పడేస్తోంది.

## తెనాలిలో వివాహిత హత్య..

అమరావతి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: గుంటూరు జిల్లాలో వివాహితను దారుణంగ హత్య చేశారు. గుంటూరు జిల్లా తెనాలి గంగానమ్మపేటలోని స్థానిక భవనం వారి వీధిలో నివాసముంటున్న రామిశెట్టి అలేఖ్య(35)ను గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేశారు. గొంతు కోసి చంపినట్లుగా పోలీసులు గుర్తించారు. గురువారం ఉదయం తన గదిలో రక్తపు మడుగులో పడిఉన్న అలేఖ్యను ఆమె భర్త రమేశ్ గుర్తించారు. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు ఘటనా స్థలనికి చేరుకుని వివరాలు సేకరించారు.మృతరాలి భర్త రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. గత కొన్నేళ్లుగా అయన భార్యను శ్రీనివాస్ అనే వ్యక్తి వేధిస్తున్నాడని తెలిపారు. అతనిపై కేసు కూడా పెట్టామని చెప్పుడు. ఆమెపై హత్యాయత్నం చేశాడని.. కుటుంబాన్ని చంపుతామని పలుమార్లు బెదిరించాడని తెలిపారు. అతడిపై పెట్టిన కేసులో శిక్ష పడే అవకాశం ఉండటంతోనే ఇంతటి ఘాతుకానికి పాల్పడ్డాడని రమేశ్ పోలీసులకు వివరించాడు. సీఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం తెల్లవారుజామున పదునైన ఆయుధంతో గొంతు కోయడంతోనే తీవ్ర గాయమై అలేఖ్య చనిపోయినట్లు తెలిపారు. హత్య జరిగిన విధానం చూస్తే తెలిసిన వ్యక్తులే ఇలా చేసినట్లు తెలుస్తోందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని చెప్పారు.

రికార్డు సొంతం చేసుకుంది. రిలయన్స్ మార్కెట్ విలువ రూ.20 లక్షల కోట్ల మార్కును దాటింది. ఈ రికార్డును సొంతం చేసుకున్న తొలి దేశీయ కంపెనీగా రికార్డు సృష్టించింది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ముఖేష్ అంబానీ కంపెనీ షేర్లు 14 శాతం మేర పుంజుకుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ స్టాక్ బీఎస్ఈలో రూ. 2,957 వద్ద సరికొత్త రికార్డును తాకింది. దీంతో ఫిబ్రవరి 13న ఇంట్రాడేలో రిలయన్స్ మార్కెట్ విలువ 1.8 శాతం పెరిగింది. 2005 ఆగస్టులో రిలయన్స్ మార్కెట్ విలువ రూ. 1 లక్ష కోట్లకు చేరుకుంది. ఏప్రిల్ 2007లో రూ. 2 లక్షల కోట్లకు, సెప్టెంబర్ 2007లో రూ. 3 లక్షల కోట్లకు, అక్టోబర్ 2007లో రూ. 4 లక్షల కోట్లకు చేరుకుంది. జూలై 2017లో రూ. 5 లక్షల లాభంతో రూ.2,953 వద్ద ట్రేడయ్యింది.

దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.20 లక్షల కోట్లు దాటింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో 1.26 శాతం లాభంతో రూ.2941 వద్ద ట్రేడ్ అయ్యింది. మధ్యాహ్నం 2.19 గంటలకు ఈ షేరు గత ముగింపుతో పోలిస్తే 0.76 శాతం మేర పెరిగి రూ.2,925 వద్ద ట్రేడయ్యింది. దీంతో ఈ రోజు రిలయన్స్‌కు బాగా కలిసొచ్చినట్టైంది. ఇక మార్కెట్ విలువ పరంగా చూస్తే రూ.15 లక్షల కోట్లతో టీసీఎస్ రెండో స్థానంలో ఉండగా, హెచ్‌డీఎఫ్‌సీ రూ.10.5 లక్షల కోట్లు, ఐసీఐసీఐ బ్యాంక్ రూ.7 లక్షల కోట్లు, ఇన్ఫీ రూ.7 లక్షల కోట్ల మార్కెట్ విలువతో అత్యధిక విలువ కంపెనీలుగా ప్రస్తుతం కొనసాగుతున్నాయి.

ఢిల్లీ పర్యటన ముగిసిన వెంటనే పవన్ కళ్యాణ ఢిల్లీ వెళతారని ప్రచారం జరిగింది. పవన్ కళ్యాణ్ ఢిల్లీ వెళ్లకుండా విజయవాడ వచ్చారు. అటు చంద్రబాబు కూడా నాలుగు రోజులుగా విజయవాడ తిరిగి రాలేదు. దీంతో పార్టీ వర్గాల్లో కూడా ఏమి జరుగుతుందో తెలియక గందర గోళానికి గురవుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ఎన్నికల పొత్తుపై స్పష్టమైన ప్రకటన బీజేపీ, టీడీపీలు ఇంత వరకు చేయలేదు. బీజేపీతో జనసేనకు పొత్తు ఉన్నా టీడీపీతో ఆ పార్టీ జట్టు కట్టింది. సీట్ల సర్దుబాటుపై కూడా ప్రాథమిక అవగాహన కుదిరింది. మరోవైపు బీజేపీని కూడా తమతో కలుపుకుపోవాలని పవన్ కళ్యాణ్ బలంగా కోరుకుంటున్నారు. వైసీపీని ఓడించడానికి బీజేపీ ఓటు బ్యాంకు కూడా పనికొస్తుందని పవన్ భావిస్తున్నారు. చంద్రబాబు కూడా బీజేపీకి దగ్గరయ్యేందుకు గత కొన్నేళ్లుగా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అయితే బీజేపీ మాత్రం ఎటూ తేల్చడం లేదు. ఈ నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో టీడీపీతో కలిసి పోటీ చేయడానికి పలు షరతులు విధిస్తున్నట్టు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. 2014లో బీజేపీ-జనసేన-టీడీపీ కూటమి విజయం సాధించింది. అప్పట్లో జనసేన అభ్యర్థులు పోటీ చేయలేదు. బీజేపీ అభ్యర్థులు కొన్ని చోట్ల తాము ఉపయోగపడినా తమకు టీడీపీ ఓటు బదిలీ కాలేదని బీజేపీ అనుమానిస్తోంది. గతంలో పలు సందర్భాల్లో బీజేపీ దోషిని చేసేలా చంద్రబాబు వ్యవహరించడంతో ఇప్పుడు పూర్తి స్థాయిలో పైచేయి కోసం ఆ పార్టీ ప్రయత్నిస్తోంది. ఏపీలో టీడీపీతో కలిసి పోటీ చేయాలంటే తాము కోరుకున్న సీట్లను ఇవ్వాలని ప్రతిపాదిస్తున్నట్లు చెబుతున్నారు. నాలుగు సీట్లలో టీడీపీ పోటీ చేస్తే కనీసం తమకు రెండైనా ఇవ్వాలని ప్రతిపాదన తెచ్చినట్టు చెబుతున్నారు. దీని ప్రకారం బీజేపీకి కనీసం యాభై సీట్టైన కేటాయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. జనసేనకు అందులో సగమైన ఇవ్వాల్సి ఉంటుంది. ఏపీలో ఉన్న 175 సీట్లలో యాభై సీట్లు బీజేపీకి, 25సీట్లు జనసేనకు ఇవ్వాల్సి వస్తే తాము నష్టపోతామనే భావన టీడీపీలో ఉంది. మరోవైపు బీజేపీని వీడి ఎన్నికల్లో పోటీ చేస్తే ఇబ్బందులు తప్పవనే భావన కూడా టీడీపీ నేతల్లో ఉంది. ప్రస్తుతం ఏపీలో బీజేపీకి నమ్మకమైన రాజకీయ భాగస్వామిగా వైసీపీ ఉంది. రెండు పార్టీల మధ్య పొత్తు లేకపోయినా పూర్తి అవగాహన మాత్రం ఉంది. బీజేపీని నమ్మించాలంటే ఆ పార్టీ పెట్టే షరతుల్ని అంగీకరించాల్సి ఉంటుందని బీజేపీ నేతలు చెబుతున్నారు.

# పల్నాడు వైసీపీలో ఫైట్...

**గుంటూరు యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15:** పల్నాడులో వైసీపీ నేతల మధ్య రాజకీయచిచ్చు రేగింది. నర్సరావుపేట నుంచి ఎంపీగా పోటీ చేయనున్న అనిల్ కుమార్ యాదవ్ .. మాజీ ఎమ్మెల్యే, వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తిపై విమర్శలు చేశారు. దీనిపై జంగా కృష్ణమూర్తి స్పందంచారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ మాటలు తగ్గించాలని జంగా కృష్ణమూర్తి హెచ్చరించారు. సంపాదన కోసం పదవులు కోసం అర్రులు చాచే మనస్తత్వం తనది కాదన్నారు. అధికారం ఉన్నప్పుడు విర్రవీగే, భజనలు చేసే మనస్తత్వం తనకు లేదని తెలిపారు. అనిల్ తో ఎవరు మాట్లాడిస్తున్నారో తనకు తెలుసని చెప్పారు. 2014లో తనను ఎవరు ఓడించారో కూడా తెలుసని పేర్కొన్నారు. ఆ విషయాలు తెలియక అనిల్ అజ్ఞానంతో మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. తనకు ఎమ్మెల్సీ పదవి ఉంది.. శాసన మండలి లో ప్రభుత్వ విప్ పదవి ఉందని చెప్పారు. ఐనా తాను నిజాలే మాట్లాడుతానని.. జరుగుతున్న వాస్తవాలు ప్రజలకు చెప్పే తత్వం తనదని అన్నారు. బీసీలకు పదవి ఇవ్వలేదని తాను అనలేదు.. అ పదవులకు పవర్ లేదని చెప్తున్నానని పేర్కొన్నారు. బీసీ ప్రతినిధులకు వైసీపీలోగౌరవం లేదని ఆయన ఆరోపించారు. 1985 నుండి తాను రాజకీయాల్లో ఉన్నానని.. అనిల్ కుమార్ 2009లో రాజకీయాలు ప్రారంభించావని.. అది గుర్తు పెట్టుకొని మాట్లాడాలని సూచించారు. అంతకుముందు.. అనిల్ కుమార్ యాదవ్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బాగా నమ్మినవారిలో కొందరు ఆయననే మోసం చేశారని, అలాంటి నాయకుల్లో జంగా కూడా ఉన్నారని ఆరోపించారు. ఫేక్ నాయకులే పార్టీలను మారతారంటూ మండిపడ్డారు. జగన్‌ను అభిమానించేవారు ఎప్పటికీ పార్టీ మారబోరని, కనీసం ఆ ఆలోచన కూడా చేయరని అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. జంగా కృష్ణమూర్తికి 2014లో టికెట్ ఇచ్చారని, ఆ ఎన్నికల్లో ఓడిపోతే అక్కున చేర్చుకుని ఎమ్మెల్సీ ఇచ్చారని అనిల్ కుమార్ యాదవ్ గుర్తు చేశారు. నరసరావుపేట నుంచి ఎంపీగా పోటీ చేయమని జంగా కృష్ణమూర్తికి కూడా జగన్ చెప్పారని, ఆయన వద్దనుకుంటేనే తనకు అవకాశం ఇచ్చారని తెలిపారు. వైసీపీలో బీసీలకు ప్రాధాన్యత లేదనడం సరికాదన్నారు. సీఎం జగన్ ద్వారా బాగా సంపాదించుకొని మళ్లీ ఆయనను విమర్శించడం ఫ్యాషన్ గా మారిందని ఫైర్ అయ్యారు. నాలుగున్నరేళ్లు జగన్ దేవుడిలా కనిపించారు.. జగన్ వల్లే పదవులు పొంది ఎదుగుతారు.. పార్టీని వీడేటప్పుడు మాత్రం అన్యాయంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. వైసీపీ 2014లో జంగా కృష్ణమూర్తికి టికెట్ ఇచ్చింది.. అక్కడ ఓడిపోతే ఎమ్మెల్సీ పదవిని ఇచ్చారు.. సీఎం జగన్ ఏమి చేయలేదో చెప్పాలి? అని జంగా కృష్ణమూర్తిని నిలదీశారు

# తిరుపతిలో ఏనుగుల బీభత్సం

## ఏనుగుల గుంపు దాడిలో రైతుకు తీవ్ర గాయాలు

**తిరుపతి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15:** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం కంద్రిగ గ్రామంలో బుధవారం రాత్రి తన తోట వద్ద కాపలాగా ఉన్న రైతుకు అడవి ఏనుగుల గుంపు దాడిలో తీవ్ర గాయాలయ్యాయి. రైతు మనోహర్ రెడ్డిని ఇతర రైతులు రక్షించారు. అటవీ శాఖాధికారులకు సమాచారం అందించి తీవ్ర గాయాలపాలైన అతడిని చికిత్స నిమిత్తం తిరుపతిలోని రుయా అస్పత్రికి తరలించారు. రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతానికి సమీపంలో ఉన్న తన తోటలో రైతు ఉన్నాడు. అతని కుడి చేతికి ఫ్రాక్చర్ తో పాటు అనేక గాయాలయ్యాయి. రుయా ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు అటవీ శాఖ వర్గాలు తెలిపాయి. చిన్న రామాపురం గ్రామపంచాయతీలోని యామలపల్లి, కొండ్రెడ్డి ఖండ్రిగలోని ఎక్కువగా పండ్లతోటలను లక్ష్యంగా చేసుకుని గత 20 రోజులుగా సుమారు 17 అడవి ఏనుగుల గుంపు బీభత్సం సృష్టిస్తున్నట్లు రైతులు తెలిపారు. గత 20 రోజులుగా జంబోల మంద ఆహారం, నీటి కోసం జనావాసాల్లోకి వస్తూ అరటి, ఇతర తోటలు, రిజర్వు చేయబడిన అటవీ ప్రాంతాలకు దగ్గరగా ఉన్న మానవ నివాసాలను లక్ష్యంగా చేసుకుంది. గ్రామస్తులు పండ్లతోటలను సందర్శించి వ్యవసాయం చేయలేకపోతున్నారని, అడవి ఏనుగులను తిరిగి అడవుల్లోకి పంపించాలని రైతులు అటవీ శాఖను కోరారు. "ఏనుగుల దాడి గురించి వేం భయపడుతున్నాము. మా గ్రామాలకు సమీపంలోని ప్రాంతాల్లో ఏనుగల మంద తరచుగా పర్యటిస్తోంది" అని యామనపల్లికి చెందిన ఓ మహిళా రైతు అవేదన వ్యక్తం చేశారు. "నేను నా ఒక ఎకరం భూమిని పండ్లతోటను సాగు చేశాను. కానీ అది అడవి ఏనుగుల వల్ల దెబ్బతిన్నది" అని రైతులు చెబుతున్నారు. కాగా ఏపీలో చిత్తురు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఏనుగులు తరుచుగా జనవాసాల్లోకి వస్తూ స్థానికులను, రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. అడవుల్లో వాటికి కావాల్సిన సౌకర్యాలు లేకపోవడమో, వేటగాళ్ల సమస్యతోనో కానీ తరుచుగా జనాల్లోకి వస్తున్నాయి. ఈ కారణంగా చేతికొచ్చే పంటలు సైతం దెబ్బతింటున్నాయి. రైతులు సైతం గాయాలపాలవుతున్నారు. అటవీ అధికారులు తాత్కాలిక చర్యలు తీసుకుంటున్నా ఏనుగులు మాత్రం అటవీ ప్రాంతాలను దాటుకొని బయటకొస్తున్నాయి.

## ఎంపీ పదవికి మిమీ చక్రవర్తి రాజీనామా

జాదవ్‌పూర్, : తృణమూల్ కాంగ్రెస్(టీఎంసీ) నేత, మిమీ చక్రవర్తి తన ఎంపీ పదవకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. స్థానిక నేతలతో విభేదాల కారణంగానే తాను రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. జాదవ్‌పూర్ ఎంపీగా ఉన్న మిమీ చక్రవర్తి రాజీనామా చేస్తున్న విషయాన్ని, టీఎంసీ చీఫ్, బెంగాల్ సీఎం మమతా బెనర్జీకి నేరుగా చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేయడం తనకు ఇష్టం లేదని మిమీ చెప్పినట్లు సమాచారం. అయితే, ఈ రాజీనామా విషయంపై ముఖ్యమంత్రి ఇంకా స్పందించలేదు. ముఖ్యమంత్రి రాజీనామాను ఆమోదిస్తే, తన రాజీనామా లేఖను లోక్‌సభ స్పీకర్ వద్దకు వెళ్లి సమర్పిస్తానని మిమీ చెప్పారు. ఇదే విధంగా లోక్‌సభలో రెండు స్టాడింగ్ కమిటీలకు కూడా ఆమె రాజీనామా చేశారు. తన నియోజకవర్గంలోని స్థానిక్ నాయకత్వం కారణంగానే ఆమె పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో జాదవ్‌పూర్ స్థానం నుంచి మిమీ చక్రవర్తి విజయం సాధించారు. మిమీ బెంగాల్ చిత్రపరిశ్రమలో ఫేమస్ యాక్టర్. 1989 ఫిబ్రవరి 11న బెంగాల్‌లోని జల్పాయ్‌గురిలో జన్మించిన ఈమె 2012లో ఛాంపియన్ సినిమాతో తన కెరీర్ ప్రారంభించింది. 25 కంటే ఎక్కువ చిత్రాల్లో ఆమె పనిచేసింది. మిమీ పాపులారిటీని చూసి 2019లో టీఎంసీ ఎంపీ టికెట్ ఇచ్చింది. ఈ ఎన్నికల్లో ఆమెపై పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి అనుపమ్ హజ్రాని ఓడించింది. దాదాపు 2 లక్షల 95 వేల ఓట్ల భారీ తేడాతో బీజేపీ నేత అనుపమ్ హజ్రాపై ఆయన విజయం సాధించారు.

### భరోసా కేంద్రం మహిళలకు అండగా

# మహిళలకు ఆత్మస్త్యైర్యాన్ని పెంచేందుకే ఈ భరోసా కేంద్రం




**మెదక్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15:** సమాజంలోని మహిళలకు బాలికలకు భరోసా ఒక విశ్వాసమని భరోసా కేంద్రం ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో భరోసా కేంద్రాన్ని నూతన భవనాన్ని ఆయన ప్రారంభోత్సవం చేశారు. జిల్లా కేంద్రంలో మహిళలకు మహిళలకు ఆత్మస్త్యైర్యాన్ని పెంచేందుకే ఈ భరోసా కేంద్రం అని ఆయన అన్నారు. గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ వారి సౌజన్యంతో రెండు కోట్ల రూపాయల నిర్మాణంతో భరోసా సెంటర్ నిర్మాణం అయిందని జిల్లాలో 2022 సంవత్సరంలో అగస్టు నెలలో ప్రారంభమైన భరోసా కేంద్రం 135 కేసులను పరిష్కరించి బాధ్యత మహిళలకు 25 లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లించడం జరిగిందని మంత్రి తెలిపారు. భరోసా కేంద్రం మహిళలకు అండగా నిలిచి బాలికతో అసభ్యంగా ప్రవర్తిస్తే పోక్సో చట్టం కింద నేరమనే విషయం అందరికి తెలియాలని భరోసా కేంద్రాలు బాధిత మహిళలకు సత్వర న్యాయం వైద్యం పరిహారం అందించేందుకు కృషి చేస్తాయనిమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే రోహిత్, డిఐజి రేమ రాజేశ్వరి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ డాక్టర్ బి. బాలస్వామి పోలీస్ సిబ్బంది భరోసా సఖి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖతార్ ఎమిర్‌తో పీఎం మోడీ చర్చలు


ఖతాం, : ప్రధాని నరేంద్రమోడీ గల్ఫ్ దేశాల్లో పర్యటిస్తున్నారు. యూఏఈ పర్యటన ముగిసిన తర్వాత ఆయన ఖతార్ వెళ్లారు. ఇటీవల ఖతార్‌లో ఇజ్రాయిల్ తరుపున గూఢచర్యం చేస్తున్నారనే ఆరోపణలపై 8 మంది భారతీయ మాజీ నేవీ అధికారులకు అక్కడి కోర్టు ఉరిశిక్ష విధించింది. అయితే, భారత్ దౌత్యమార్గాల ద్వారా ఒత్తిడి తీసుకురావడంతో ఖతార్ దిగివచ్చి వారందర్ని విడుదల చేసింది. ప్రస్తుతం వీరంతా ఇండియా చేరుకున్నారు. ఇదిలా ఉంటే, ఈ పరిణామం జరిగిన కొన్ని రోజులకే, ఈ రోజు ప్రధాని మోడీ, ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీతో గురువారం ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. దోహాలో భేటీ అయిన ఇరువురు దేశాధినేతలు పలు అంశాలపై చర్చించారు. ప్రధాని పదవిని చేపట్టిన తర్వాత ఖతార్ దేశాన్ని ప్రధాని రెండోసారి సందర్శించారు. అంతకుముందు 2016లో ఆ దేశంలో పర్యటించారు. ముఖ్యంగా సీఎన్జీ, చమురు రంగాల్లో ఇరు దేశాల నేతలు చర్చించినట్లు సమాచారం. ఈ పర్యటనకు ముందు ప్రధాని నరేంద్రమోడీ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ)లో పర్యటించారు. ఆ దేశ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో పలు ఒప్పందాలు చేసుకున్నారు. అబుదాబిలో నిర్మితమైన, గల్ఫ్ లోనే అతిపెద్దదైన హిందూ అలయాన్ని ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు.

# రాజ్యసభ స్థానాలకు ఏకగ్రీవమేనా

**విజయవాడ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15:** ఏపీలోఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలకు కొద్దిరోజుల్లో ఎన్నికలు జరగనున్నాయి. అధికార వైసీపీకి ఉన్న బలాన్ని బట్టి ఈ మూడు స్థానాలు ఆ పార్టీకే దక్కుతాయి. అందుకు అనుగుణంగానే ముగ్గురు అభ్యర్థులను వైసీపీ అధిష్టానం ప్రకటించింది. వీరిలో ఉత్తరాంధ్ర పార్టీ బాధ్యతలు చూస్తున్న టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, రఘునాథరెడ్డి అభ్యర్థిత్వాలను వైసీపీ అధిష్టానం ఖరారు చేసింది. ఒక్కో ఎంపీ స్థానాన్ని దక్కించుకోవాలంటే 44 మంది ఎమ్మెల్యేల మద్దతు అవసరం. వైసీపీకి గడిచిన ఎన్నికల్లో వచ్చిన 151 స్థానాలను బట్టి ఈ మూడు స్థానాలను దక్కించుకునేందుకు అనుగుణమైన మెజార్టీని సులభంగానే సాధిస్తుంది. కానీ, ఎమ్మెల్సీ స్థానానికి గతంలో జరిగిన ఎన్నిక సమయంలో కొందరు ఎమ్మెల్యేలు అధికార వైసీపీకి ఝలక్ ఇచ్చారు. నలుగురు పార్టీ ఎమ్మెల్యేలు టీడీపీ అభ్యర్థికి ఓటు వేయడంతో తెలుగుదేశం పార్టీ నిలబెట్టిన అభ్యర్థి ఎమ్మెల్సీగా విజయం సాధించారు. ఇది పార్టీకి ఊహించనిపరిణామం కావడంతో ముఖ్య నాయకులు షాక్ తిన్నారు. అటువంటి పరిస్థితి మరోసారి ఎదురవుతుందా..? అన్న ఆందోళన పార్టీ నాయకుల్లో ఉంది. వచ్చే ఎన్నికలకు వైసీపీ గత కొన్నాళ్ల నుంచి వ్యూహాలను సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే అనేక నియోజక వర్గాల్లో కొత్త అభ్యర్థులను ప్రకటించారు. సిటింగ్ ఎమ్మెల్యేలను మార్చేశారు. కొందరిని వేర్వేరు చోట్లకు స్థాన చలనం కలిగించారు. కొందరికి ఎంపీ స్థానాలను ఖరారు చేశారు. ఈ పరిణామాలన్నీ వైసీపీ అధిష్టానాన్ని ఇబ్బందులకు గురి చేసే ప్రమాదముందని చెబుతున్నారు. అరు విడతల్లో సుమారు 60కుపైగా స్థానాలకు వైసీపీ అధిష్టానం అభ్యర్థులను ఖరారు చేసింది. వీరిలో చాలా మందికి టికెట్లు లేవని చెప్పేసింది. వారంతా ఇప్పుడు పార్టీకి లైన్‌కు అనుగుణంగా ఉండి రాజ్యసభ అభ్యర్థులకు ఓట్లేస్తారా..? అన్నది ఇప్పుడు సస్పెన్స్‌గా మారింది. ఇప్పటికే చాలా మంది ఎమ్మెల్యేలు బయటకు వచ్చి మరీ వైసీపీ అధినాయకత్వంపైనా, సీఎం జగన్‌పైనా నేరుగా విమర్శలు సంధిస్తున్నారు. వారంతా పార్టీ అభ్యర్థులకు ఓట్లేసే పరిస్థితి ఉండదని చెబుతున్నారు. ఇప్పటికే కొందరు టీడీపీ నేతలతో టచ్‌లోకి కూడా వెళ్లారు. ఇవన్నీ చూస్తే వైసీపీ ఇబ్బందికర పరిస్థితిని రాజ్యసభ ఎన్నికల్లో ఎదుర్కొంటుందా..? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అయితే, మూడు స్థానాలు గెల్చుకునేందుకు వైసీపీకి 132 మంది ఎమ్మెల్యేలు బలం ఉంటే సరిపోతుంది. వైసీపీకి 151 మంది ఉన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా ఓట్లేసిన రెబల్స్, తాజాగా మరో 20 మంది వరకు రెబల్స్ ఉంటారని అంచనా వేసుకున్నా.. వైసీపీకి పెద్దగా నష్టం ఉండకపోవచ్చని చెబుతున్నారు. ఎందుకంటే టీడీపీ, జనసేన నుంచి గెలిచి వైసీపీతో సన్నిహితంగా ఉంటున్న ఎమ్మెల్యేలు ఐదుగురు ఉన్నారు. వీరి బలంగా సులభంగానే రాజ్యసభ స్థానాలను గెలుస్తానమని పార్టీ నాయకులు చెబుతున్నారు. వటీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు వ్యూహం ఎవరిక అంతు చిక్కదు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో కూడా పార్టీ అభ్యర్థిని నిలబెట్టరనుకున్న తరుణంలో పార్టీ నుంచి అభ్యర్థిని నిలబెట్టడమే కాకుండా గెలిపించే చతురతను చంద్రబాబు ప్రదర్శించారు. ఇప్పుడు కూడా చంద్రబాబు అదే విధమైన వ్యూహాలను అనుసరించే అవకాశశముంది. ప్రస్తుతం టీడీపీకి రాజ్యసభలో ఉన్న ఏకైక సభ్యుడు కనకమేడల రవీంద్ర. అ స్థానం ఖాళీ అవుతోంది. కొత్తగా ఎవరూ టీడీపీ నుంచి ఎన్నిక కాకపోతే రాజ్యసభలో ఆ పార్టీ స్థానమే కోల్పోతుంది. దీన్ని కూడా చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకునే అవకాశముంది. రాజ్యసభలో టీడీపీ నుంచి ప్రాతినిధ్యం ఉండాలంటే ఒక్క స్థానాన్ని అయినా కైవశం చేసుకోవాలి. అందుకు అనుగుణంగా టీడీపీ సిద్ధమవుతున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, టీడీపీ కూడా నామినేషన్ పత్రాలు తీసుకుంది. ఇదే ఇప్పుడు వైసీపీ నేతలను కలవరానికి గురి చేస్తోంది. ఈ నెల 15 వరకు నామినేషన్ల దాఖలుకు సమయం ఉంది. అయితే, టీడీపీ నుంచి ఎవరు పోటీ చేస్తారన్న దానిపై ఇప్పటి వరకు స్పష్టత లేదు. టీడీపీ కూడా అభ్యర్థిని ప్రకటించలేదు. గెలిచే అవకాశం ఉందని టీడీపీ అధినాయకత్వం భావిస్తే మంగళ, బుధవారాల్లో అభ్యర్థిని ప్రకటించే అవకాశముంది. రాజ్యసభలో రాష్ట్ర కోటాలో 11 స్థానాలు ఉండగా, ప్రస్తుతం వైసీపీకి చెందిన ఎనిమిది మంది సభ్యులు ఉన్నారు. ఈ మూడు స్థానాలు గెలిస్తే మొత్తం స్థానాలు వైసీపీ ఖాతాలోకి చేరతాయి. చూడాలి మరి టీడీపీ ఈ ఎన్నికల్లో పోటీకి దిగితే ఎన్నిక అనివార్యం అవుతుంది. పోటీ చేసేందుకు ముందుకు రాకపోతే మాత్రం ఏకగ్రీవంగా వైసీపీ అభ్యర్థులు విజయం సాధించనున్నారు.



హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత రాజకీయ కార్యాచరణను కేసీఆర్ ఖరారు చేసుకున్నారు. అది కృష్ణా ప్రాజెక్టుల అంశం. కేంద్రానికి ప్రాజెక్టులు అప్పగిస్తున్నారని అది తెలంగాణకు తీవ్ర అన్యాయమని ప్రజల్లోకి వెళ్తున్నారు. మొన్న నల్లగొండలో జరిగిన బహిరంగసభలో కేసీఆర్ తన ఉద్యమం నాటి ప్రసంగాలను గుర్తుకు తెచ్చే ప్రయత్నం చేశారు. కటువైన పదాలు ఉపయోగించారు. తన ప్రాణాన్ని తెలంగాణ ప్రయోజనాల కోసం అడ్డు వేస్తానన్నారు. రాజకీయాల్లో దేనికైనా ఇది ఎలా సాధ్యం అని అనుకోవడానికి అవకాశం లేదు. దేనినైనా సాధ్యం చేస్తేనే రాజకీయంగా విజయం లభిస్తుంది. కేసీఆర్ అలాంటి ప్రయత్నం చేయడంతో ఓటమి మిగిలింది. బీఆర్ఎస్ పార్టీకి ప్రత్యేకమైన ఓటు బ్యాంక్ లేదు. కులం బలం లేదు. మతం బలం లేదు. ఉన్నదల్లా ప్రాంతీయ సెంటిమెంట్ మాత్రమే . కారణం ఏదైతేనే కేసీఆర్ తన తెలంగాణ సెంటిమెంట్ బలాన్ని వదిలేసుకుని జాతీయ వాద రాజకీయాలు చేయాలనుకున్నారు. అది ఎంత తప్పో ఇప్పుడు తెలిసి వచ్చింది. అసలుకే మోసం వచ్చే పరిస్థితి ఏర్పడటంతో వేగంగా తప్పు దిద్దుకునేందుకు ప్రయత్నిస్తున్నారు దానిలో భాగంగానే కృష్ణా ప్రాజెక్టులు .. కేఆర్ఎంబీకి అప్పగించడంపై ఉద్యమం ప్రారంభమయింది. మొదటి సారిగా నల్లగొండ సభతో ప్రజల ముందుకు వచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు ఇప్పుడు కేసీఆర్‌కు అత్యంత ముఖ్యం. అరేడు పార్లమెంట్ సీట్లు గెల్చుకోకపోతే తర్వాత పార్టీ నేతల్ని..క్యాడర్ ను..అంతిమంగా పార్టీని కాపాడుకోవడం కష్టం. ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా పార్టీని నిర్వీర్యం చేయడానికి రెండు జాతీయ పార్టీలు ప్రయత్నిస్తాయి. అ విషయం కేసీఆర్‌కు తెలియనిదేం కాదు. ఇప్పటికిప్పుడు పార్టీని కాపాడుకోవాలంటే మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ తప్ప మరో అయుధం కేసీఆర్ వద్ద లేదు. అందుకే మళ్లీ అందుకోవాలని డిసైడయ్యారు. తాను వదిలేసిన సెంటిమెంట్ అస్త్రం కోసం పార్లమెంట్ ఎన్నికలకు ముందు అఖరి ప్రయత్నం చేస్తున్నారు. దక్షిణ తెలంగాణలో బీఆర్ఎస్ పూర్తిగా దెబ్బతిన్నది. ప్రస్తుత కృష్ణా ప్రాజెక్టుల వివాదం కూడా పూర్తిగా దక్షిణ తెలంగాణపై అ?ధారపడి ఉంది. ఈ క్రమంలో ప్రాజెక్టుల అంశంతో ప్రజల్లో మరోసారి సెంటిమెంట్ రేపి.. పార్టీని బతికించుకోవాలని గట్టి ప్రయత్నం చేస్తున్నారు. తన ప్రయత్నాలు ప్రారంభించారు. ప్రాజెక్టులు కేంద్రం చేతుల్లోకి వెళ్లిపోయానని.. ఇక తెలంగాణకు ఒక్క చుక్క నీరు రాదని బీఆర్ఎస్ నేతలు ప్రచారం చేస్తున్నారు. వాస్తవానికి కెఆర్ఎంబి పేరుతో అంది వచ్చిన అవకాశాన్ని వదులుకునేందుకు కేసీఆర్ సిద్ధంగా లేరు. అందుకే అసెంబ్లీకి వెళ్లకపోయినా.. అక్కడ తన వాదన వినిపించకపోయినా సమస్య లేదని.. ప్రజల ముందే తాను చెప్పాలనుకున్నది చెప్పాలనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. అంటే తెలంగాణ నీటి ప్రయోజనాల పేరుతో నల్లగొండలో కేసీఆర్ నిర్వహించిన బహిరంగసభ పార్లమెంట్ ఎన్నికల ప్రచార భేరీకి ప్రారంభసభ అనుకోవచ్చు. దాన్ని ప్రాజెక్టుల సభగా చేసి.. తన పాత అస్త్రం తెలంగాణ సెంటిమెంట్ ను మళ్లీ పొందాలనుకుంటున్నారు. తెలంగాణ అంటే కేసీఆర్.. తనను కాదని వేరే పార్టీని ప్రజలు ఎన్నుకోరన్న నమ్మకంతో .. పార్టీని టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్ గా మార్చి జాతీయ రాజకీయాలపై ఎక్కువ దృష్టి పెట్టారు. చివరికి తెలంగాణలో గ్రౌండ్ కోల్పోవడంతో సర్వం కోల్పోయినట్లయింది. ఇప్పుడు మళ్లీ మూలలకు వచ్చి .. తన అయుధాన్ని వెదుక్కుంటున్నారు. ఇప్పుడు మళ్లీ కేసీఆర్ చెప్పే మాటల్ని విని ప్రజలు భావోద్వేగానికి గురవుతారా లేదా అన్నదానిపైనే అయన రాజకీయ భవితవ్యం అధారపడి ఉంది. నిజానికి కేసీఆర్ ఓడిపోయి రెండు నెలలు కూడా కాలేదు. ఈ లోపే తెలంగాణకు ఏదో జరిగిపోతోందని ప్రజల్ని నమ్మించడం అంత తేలిక కాదు. కానీ కేసీఆర్ కు మరో అప్షన్ లేదు. అందుకే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలాంటి విషయాల్లో కేసీఆర్ చేసే రాజకీయం ఎవరూ ఊహించని విధంగా ఉంటుంది. కానీ ప్రజలు ఎలా స్పందిస్తారన్నదానిపైనే అసలు విజయం అధారపడి ఉంటుంది. నల్లగొండ సభపై ప్రజల అభిప్రాయం ఎలా ఉంటుందో.. దాన్ని బట్టి కేసీఆర్ ప్రయత్నాలు వర్కవుట్ అవుతాయా లేదా అన్నది అంచనా వేసుకోవచ్చు. ఈ విషయంలో బీఆర్ఎస్ నేతలు అంత సంతృప్తిగా ఉన్నట్లుగా కనిపించడం లేదు.



గుంటూరు యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: గుంటూరులోని శారద కాలనీ ప్రాంతంలో డయేరియా బాధితులను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు బృందం పరామర్శించింది. బృందంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు, జిల్లా కార్యదర్శి భాష రామారావు నగర కార్యదర్శి నళినీకాంత్ తదితరులు ఉన్నారు. గతవారం పది రోజులుగా శారదా కాలనీ ప్రాంతంలో కలుషిత నీరు త్రాగి ప్రజలు వాంతులు విరోచనాలతో హాస్పిటల్ పాలవుతున్న విషయం విధితమే. ఈ నేపథ్యంలో సిపిఎం నాయకులు కాలనీలో సందర్శించి బాధితులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి, వైద్య చికిత్స గురించి అరా తీశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు డ్రైనేజీ, రోడ్లు, త్రాగునీరు తదితర సమస్యలను నాయకులు దృష్టికి తెచ్చారు. గుంటూరూలో కలుషిత నీటి మరణాల వెనుక ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తెలిపారు. మంచినీటి సరఫరా విషయంలో కార్పొరేషన్ అధికారులు సరైన చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఈ ఘటనకు కారకులైన అధికారులపై సత్వరమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మరణించిన వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల చెక్కు అందించి చేతులు దులుపుకునే ప్రయత్నం ప్రభుత్వం చేసిందని అగ్రహించారు. మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు పరిహారం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. బాధితులందరికీ వైద్య చికిత్స అందించడంతోపాటు, వారు కోలుకునే వరకు ఉచితంగా మందులను అందించాలని కోరారు.

# ఉల్లి రైతుకు ధరాఘాతం

### ఎగుమతులపై కేంద్రం ఆంక్షలు
### వ్యాపారుల సిండికేట్
### భారీగా పడిపోయిన ధర



కర్నూలు యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: రెండు తెలుగు రాష్ట్రాలకే కాకుండా దక్షిణ భారతదేశంలో అత్యధికంగా ఉల్లిని పండించే రైతులకు ధరాఘాతం తప్పడం లేదు. ఉల్లి ఎగుమతిపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడం, వ్యాపారులు సిండికేట్ కావడంతో ధరలు బాగా పడిపోవడంతో నష్టాలను మూటగట్టుకుంటున్నారు. కర్నూలు జిల్లాలో ఉల్లి సాధారణ సాగు 38,707 ఎకరాలు కాగా, గతేడాది 59,160 ఎకరాల్లో సాగు చేశారు. ఈ ఏడాది అ సంఖ్య 42,162కు తగ్గింది. ఈ ఏడాది వర్షాలు సరిగ్గా పడకపోవడంతో ఉల్లి సాగు అలస్యమైంది. ఫలితంగా పంట కూడా అలస్యంగా మార్కెట్‌కు వస్తోంది. మార్కెట్‌కు వచ్చే పంట తక్కువగా ఉన్నా, రైతుకు గిట్టుబాటు ధర రావడం లేదు. పంటను నష్టానికే రైతులు విక్రయించుకోవాల్సి వస్తోంది. ఎకరం విస్తీర్ణంలో ఉల్లి సాగుకు రూ.80 వేల వరకూ పెట్టుబడి అవుతోంది. విత్తనాలకు రూ.10 వేలు, రసాయనిక ఎరువులకు రూ.17 వేలు, సేద్యానికి రూ.4 వేలు, కలుపు తీయడానికి రూ.15 వేలు, క్రిమిసంహారక మందులకు రూ.20 వేలు, కోతలకు రూ.10 వేల వరకూ ఖర్చవుతోంది. మార్కెట్‌కు తీసుకొచ్చే సరికి గరిష్టంగా క్వింటాలు రూ.వెయ్యి మాత్రమే పలుకుతోంది. ఆ లెక్కన కిలోకు రూ. 10 కూడా రావడం లేదు. క్వింటాలుకు కనీసం రూ.2 వేలు పలికితే ఖర్చుకు తగ్గట్లు ధర వస్తుందని రైతులు చెబుతున్నారు. ఈ నెలలో ఇప్పటి వరకూ 12,456 క్వింటాళ్ల ఉల్లి మార్కెట్‌కు వచ్చింది. క్వింటాలు ఉల్లి కనిష్టంగా రూ.415, గరిష్టంగా రూ.1089, మధ్యస్థంగా రూ.1039 పలికింది. ఎక్కువ మంది రైతులకు రూ.500 నుంచి రూ.800 మాత్రమే వచ్చింది. కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో 220 మంది లైసెన్డ్ వ్యాపారులు ఉన్నారు. వారిలో 30 మంది ఉల్లి క్రయవిక్రయాలు సాగిస్తుంటారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. తాము కొన్న సరుకును పెద్ద వ్యాపారులకు విక్రయింటారు. అక్కడి నుంచి బహిరంగ మార్కెట్‌లోకి వచ్చేలోపు ఉల్లి ధర అమాంతం పెరిగిపోతోంది. బహిరంగ మార్కెట్‌లో కిలో ఉల్లి రూ.30 పలుకుతోంది. మార్కెట్‌లో వ్యాపారుల మాయాజాలానికి తోడు ప్రస్తుతం ఎగుమతులు నిలిచిపోయాయి. మన దేశం నుంచి శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్, పాకిస్తాన్‌కు ఉల్లి ఎగుమతి అయ్యేది. ఉల్లి ఎగుమతులను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో, ఉల్లిని కొనేందుకు వ్యాపారులు విముఖత వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఉల్లికి గిట్టుబాటు ధర ప్రకటించడం లేదు. ఇవన్నీ రైతుల నష్టాలకు కారణం అవుతున్నాయి.

# ఏపీలో తెరపైకి కొత్త పార్టీ

### లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ పేరిట పార్టీ
### రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ ప్రకటన

అమరావతి,యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: ఎన్నికల వేళ ఏపీలో కొత్త రాజకీయ పార్టీ పురుడు పోసుకుంది. జగన్ మెచ్చిన అధికారే.. కొత్త పార్టీని ఏర్పాటు చేశారు. లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ పేరిట పార్టీని ప్రకటించారు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్. గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన అధికజన మహాసంకల్ప సభలో పార్టీ పేరును ప్రకటించారు విజయ్ కుమార్. ఈ సందర్భంగా సీఎం జగన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పేదల కోసం యుద్ధం చేస్తా అంటున్నానన్న జగన్.. పెత్తందార్లు దోచుకున్న భూములను పేదలకిచ్చి నిజాయితీ చాటుకోవాలన్నాని అన్నారు. పేదల భూములను దౌర్జన్యంగా లాక్కున్నారని.. వారి అస్తులను తిరిగి వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సర్వే చేయించి అసలైన లబ్ధిదారులకే భూములు ఇవ్వాలన్నారు విజయ్ కుమార్. గిరిజన ప్రాంతాల్లో కనీస మౌలిక వసతులు లేవని.. అసుపత్రులకు వెళ్లలేక ఎంతో మంది గిరిజన మహిళలు చనిపోతున్నారని అవేదన వ్యక్తం చేశారు. విజయ్‌కుమార్ గతంలో ఏపీ సీఎం జగన్ ప్రభుత్వంలో కీలక భూమిక పోషించారు. అ క్రమంలోనే అయనపై సీఎం జగన్ ఎన్నోసార్లు ప్రశంసలు కురిపించారు. జగన్‌కు బాగా దగ్గరవడంతో విజయ్ కుమార్.. వైసీపీలో చేరుతారని.. ప్రకాశం జిల్లా నుంచి అసెంబ్లీ పోటీ చేస్తారని ఊహాగానాలు వినిపించాయి. అ క్రమంలో విజయ్ కుమర పాదయాత్ర కూడా చేశారు. అతి త్వరలోనే అయన జగన్ పార్టీలో చేరతారని ప్రచారం జరుగుతున్న సమయంలోనే.. పరిణామాలు శరవేగంగా మారిపోయాయి. విజయ్ కుమార్ పోటీ చేయాలని భావించిన నియోజకవర్గంలో.. వైసీపీ కొత్త పార్టీని ప్రకటించింది. పార్టీ తీరుతో అయన తీవ్ర అసంతృప్తికి గురైనట్లు తెలిసింది. ఈ క్రమంలోనే కొత్త పార్టీ పెట్టారు.సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితంగా మెలిగిన ఐఏఎస్ అధికారుల్లో ఒకరిగా విజయ్‌కుమార్‌కు పేరుంది. ముఖ్యంగా ఏపీలో వాలంటీర్ వ్యవస్థ, కొత్త జిల్లాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. విద్యాశాఖతోపాటు అనేక శాఖల్లో పనిచేసి తనదైన ముద్ర వేసుకున్నారు విజయ్ కుమార్. అంతేకాదు నెల్లూరు, ఒంగోలు, కృష్ణా జిల్లాలకు కలెక్టర్‌గానూ సేవలందించి.. ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టారు. విధులకు దూరమయినా.. దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఐక్యతా విజయపథంతో పేరుతో పాదయాత్ర నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి.. క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకున్నారు. గతేడాది జులై 23న తిరుపతి జిల్లా తడ నుంచి విజయ్ కుమార్ పాదయాత్ర ప్రారంభమైంది. అక్కడి నుంచి కాకినాడ జిల్లా తుని వరకు 2,729 కిలోమీటర్ల మేర నడిచి... 147 రోజుల పాటు 1250 గ్రామాలు, పట్టణాల్లో పేదల సమస్యలపై అధ్యయనం చేశారు. ఏపీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, మైనార్టీ వర్గాల పేదలకు స్వేచ్ఛ కరువైందన్న అయన.. వారి అభ్యున్నతి కోసమే పార్టీ పెడుతున్నట్లు తెలిపారు.

# వైసీపీ నేతలకు రీ-సర్వే టెన్షన్



విశాఖపట్టణం యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: ఉత్తరాంధ్ర వైసీపీ నేతలకు రీ-సర్వే టెన్షన్ పట్టుకుందా ? అభ్యర్థిత్వం ఖరారైన నేతలు...అయా నియోజకవర్గాల్లో ప్రచారం షురూ చేశారు. భారీగా ఖర్చు చేస్తున్న నేతలకు...వైసీపీ షాకిచ్చింది. అయా నియోజకవర్గాల్లో మళ్లీ రీ సర్వే చేయిస్తున్నట్లు బాంబు పేల్చింది. విశాఖ జిల్లాలోని నేతల పరిస్థితి కక్కలేక... మింగలేక అన్నట్లు తయారైంది. వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ అభ్యర్థుల ఎంపిక చేస్తున్నారు. స్థానిక సమీకరణాలు, కుల సమీకరణాలు అధారంగా విస్తృతమైన వడపోత పోసింది. అ తర్వాత సమన్వయకర్తలు మార్పులు చేసింది. విశాఖ జిల్లాలో అనూహ్యమైన నిర్ణయాలను అమలు చేసింది. సర్వేలు అధారంగా కొత్త నాయకత్వం ఎంపిక చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో పుంజు కోలేదనే అభిప్రాయం వ్యక్తమైంది. దీంతో రీ సర్వేలు జరుగుతుండటంతో చివర వరకు రేసులో మిగిలేది ఎవరన్న దానిపై చర్చ జరుగుతోంది. విశాఖ తూర్పు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబును ఓడించాలన్న లక్ష్యంతో ఉంది. 2019లో యాదవ సామాజిక వర్గానికి చెందిన విజయ నిర్మలను బరిలోకి దించింది. జనసేన ప్రభావంతో వైసీపీ ఓట్లు చీలిపోవడంతో వెలగపూడి 25వేల ఓట్లతో గెలుపొందారు. వైసీపీ, జనసేన అభ్యర్థులు యాదవ సామాజిక వర్గానికే చెందిన వారు కావడంతో విజయ నిర్మల ఓటమి పాలయిందని వైసీపీ లెక్కలు వేసుకుంది. అమెకు సీటు గ్యారెంటీ అన్న సమయంలో సిట్టింగ్ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ ఎంట్రీ ఇచ్చారు. కమ్మ సామాజిక వర్గానికి చెందిన వెలగపూడిని ఎదుర్కోవాలంటే... అదే కులం అభ్యర్థి అయితే కరెక్ట్ అనే అంచనాలు ఉన్నాయి. దీంతో ఎంవీవీ సత్యనారాయణను అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని వైసీపీ అదేశించింది. గెలిచి తీరాలనే లక్ష్యంతో...పండుగలు, వేడుకల్లో కులాలు, మతాల వారీగా ప్రజలు, కేడర్ అవసరాలకు భారీగా డబ్బు కుమ్మరిస్తున్నారు. ఇంత చేసినా తూర్పులో ఎంవీవీకి ఆశించిన స్థాయిలో మైలేజ్ రావడం లేదనే చర్చ జరుగుతోంది. అరకులోయలో ఎంపీ మాధవి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది వైసీపీ అధిష్ఠానం. స్థానిక వ్యతిరేకత కారణంగా పునరాలోచనలో పడింది. ఎంపీ మాధవి స్థానంలో నూతన సమన్వయకర్తగా రేగం మత్స్యలింగంకు బాధ్యతలు అప్పగించింది. ఈ మార్పులు తర్వాత మరికొన్ని నియోజకవర్గాలలో రీ సర్వే చేయిస్తోంది. కేప్రజాదరణతో పాటు నాయకత్వం అంగ, అర్థబలం అధారంగా మరోసారి మార్పులు సాధ్యం అనే దిశగా చర్చ జరుగుతోంది. అటు భీమిలిలో విజయ నిర్మల కుటుంబంపై అధినాయకత్వానికి పాజిటివిటీ ఉండటంతో....యాదవులకు అవకాశం ఇవ్వాలనే పునరాలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే ఈక్వేషన్ ను అధిష్ఠానం వర్కవుట్ చేస్తే ఎంటన్న చర్చ జోరుగా జరుగుతోంది.మేయర్ గొలగాని హరి వెంకట కుమారి... అసెంబ్లీ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో రీ-సర్వే ప్రభావం ఇక్కడ మార్పులను ప్రభావితం చేస్తుందా...? లేక ఎంవీవీ సత్యనారాయణ సమర్థత వైపే మొగ్గు చూపుతుందా అన్నది అసక్తికరంగా మారింది. గాజువాక లో సిట్టింగ్ ఎమ్మెల్యే నాగిరెడ్డిని ఫస్ట్ లిస్టులోనే వైసీపీ మార్చేసింది. కార్పొరేటర్ ఉరుకూటి చందును నియమించి షాక్ ఇచ్చింది. ఈ మార్పులు ముందుగా ఎమ్మెల్యేకు చెప్పే చేశామని పార్టీ పెద్దలు చెప్పినప్పటికీ కేడర్ అంగీకరించడం లేదు. గాజువాక,తూర్పు సీట్లలో రీ సర్వేలు ఎవరిని ప్రభావితం చేస్తాయన్నది అసక్తికరంగా మారింది.

# సేవాలాల్ చూపిన మార్గంలో నడవాలి

### తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూరు యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: బంజారాల అరాధ్య గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడవాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. తాండూరు పట్టణంలో గురువారం బాలాజీ నర్సింగ్ అసుపత్రి పక్కన సంత్ సేవాలాల్ 280వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత సేవాలాల్ విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ చూపించిన మార్గం అదర్శనీమన్నారు. అయన బోధనలను అందరూ అచరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. సేవలాల్ ముందు చూపు ద్వారా ఎంతో మంది గిరిజనులు ఈ రోజు వివిధ రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. అలాగే త్వరలో తాండూరులో 2 కోట్లతో బంజారా భవనం నిర్మించుకుందన్నారు. ప్రభుత్వ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స్వప్న, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ మురళి కృష్ణ గౌడ్, డాక్టర్ సంపత్ కుమార్, దారా సింగ్ నాయక్ , విట్టల్ నాయక్, ప్రభాకర్ గౌడ్, వాస్ పవర్ నాయక్, ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

...వేగవంతం చేసింది. గృహ వినియోగదారులకు నెలకు 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. దీనికి అనుగుణంగా కచ్చితమైన అర్హుల లెక్కతేల్చే పనిలో పడ్డారు. ఉదాహరణకు వికారాబాద్ జిల్లానే తీసుకుంటే.. దీని పరిధిలో పరిగి, కొడంగల్, వికారాబాద్, తాండూరు నియోజకవర్గాలున్నాయి. నెలకు 200 యూనిట్లలోపు విద్యుత్తు వాడుతున్న నివాసాలు 1.9 లక్షలు ఉన్నట్లు అధికారుల అంచనా. ఆ మేరకు ప్రభుత్వానికి జాబితా పంపించారు. మొత్తం విద్యుత్తు సర్వీసు లెక్కలతో పాటు 200 యూనిట్లలోపు విద్యుత్తును వినియోగించే గృహాల లెక్కలు సైతం తీశారు. మరింత లోతుగా పరిశీలించి వివరాలు సేకరించే పనిలో సిబ్బంది నిమగ్నమయ్యారు. అర్హులందరికీ ఉచిత విద్యుత్తు అందించేందుకు కార్యాచరణ ...సేకరిస్తున్నారు. ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా ఇప్పటికే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు వంటి పథకాలను అమలు చేసింది. వీటితో పాటు ఇటీవలే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల్లో సైతం 200 యూనిట్ల విద్యుత్తు వినియోగానికి సంబంధించిన అంశం పొందుపర్చి వివరాలు సేకరించడంతో ఈ పథకాన్ని సైతం త్వరలో ప్రభుత్వం అమలు చేస్తుందని వినియోగదారులు భావిస్తున్నారు. మరోవైపు ఈ పథకం అమలుకు సంబంధించి మార్గదర్శకాలు ఇంకా ఖరారు కాలేదు. వాటి జారీ అనంతరమే ఉచిత విద్యుత్తు ఎవరికి వర్తిస్తుందనేది తేలుతుంది. అప్పటి వరకు వేచి చూడాల్సిందేనని అధికారులు పేర్కొంటున్నారు.

# పాడి కౌశిక్ రెడ్డి జాగ్రత్త..

**నోరు అదుపులో పెట్టుకో...!**

**-బీసీ సంఘం రాష్ట్ర నాయకులు మార్క అనిల్ గౌడ్**



**హుస్నాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15:** మంత్రి పొన్నం ప్రభాకర్ గురించి పిచ్చికూతలు కూస్తే బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాకు అనిల్ గౌడ్ అన్నారు . మంత్రి పొన్నంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నోరు అదుపులో పట్టుకోవాలని లేనిచో బీసీలు ఏకమై నీ అంతు చూస్తామని హెచ్చరించారుమతి గతితప్పిమాట్లాడుతున్న కౌశిక్ రెడ్డి బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పై నువ్వు చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్సీగా హుజురాబాద్ నియోజకవర్గంలో నువ్వు అనుసరించిన పద్ధతి నువ్వు మాట్లాడిన మాటలకు ప్రజలు నీ గురించి ఏం మాట్లాడుకున్నారో అందరికీ తెలుసని విద్యార్థి దశ నుండి రాజకీయాల్లో 35 సంవత్సరాలకు పైగా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉండి చిన్న వయసులోనే పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికై 39 మంది ఎంపీలకు కన్వీనర్ గా వ్యవహరించి నేడు హుస్నాబాద్ నుంచి గెలుపొంది తెలంగాణ ప్రభుత్వంలో కీలక మంత్రిగా ప్రజా పాలన అందిస్తున్న పొన్నం ప్రభాకర్ గురించి మాట్లాడే అర్హత కూడా నీకు లేదని అన్నారు. హుజురాబాద్ శాసనసభ ఎన్నికలలో నీ కుటుంబాన్ని అడ్డుపెట్టుకొని గెలిపించకపోతే ఆత్మహత్య చేసుకుంటామని ఓటర్లను మానసికంగా ఇబ్బంది పెట్టిన నువ్వు మంత్రి గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు .దయగల ఓటర్లు ఎక్కడ ఈ పిచ్చోడు చచ్చిపోతాడో అని ఓట్లు వేసి గెలిపించిన ప్రజలనుమోసం చేస్తూ బ్రతుకుతున్న నువ్వు సమాజంలో తిరిగే హక్కు లేదని అన్నారు . పొన్నం ప్రభాకర్ గురించి వారి సతీమణి గురించి తప్పుగా మాట్లాడిన కౌశిక్ రెడ్డి వెంటనే వారి కుటుంబానికి క్షమాపణ చెప్పాలి. లేనిపక్షంలో భవిష్యత్తులో బీసీల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

87,431 ఎకరాల్లో రైతులు పంట కోల్పోయారు. ఈ లెక్కలు కేవలం 33 శాతం పైన దెబ్బతిన్న పంటలు మాత్రమే. 30 శాతంలోపు దెబ్బతిన్న పంట ఇంకా వేలాది ఎకరాల్లో ఉన్నప్పటికీ నిబంధనల పేరుతో ప్రభుత్వం లెక్కల్లోకి తీసుకోకుండా పక్కకు పెట్టేసింది. తుపాను దెబ్బకు అత్యధికంగా వరి పంట 69,697 ఎకరాల్లో దెబ్బతింది. మినుము, పొగాకు, పత్తి పంటలు సైతం దెబ్బతిన్న పరిస్థితి ఉంది. సంక్రాంతికి ముందే పంట నష్టపరిహారం అందిస్తామంటూ సిఎం జగన్ ప్రకటించారు. మిచౌంగ్ తుపానుకు దెబ్బతిన్న పంటలకు సంబంధించి ఏలూరు జిల్లాలో రూ. 14.87 కోట్లు, పశ్చిమగోదావరి జిల్లాలో రూ.26.06 కోట్లు సుమారు మొత్తం రూ.41 కోట్ల వరకూ రైతులకు అందాల్సి ఉంది. సంక్రాంతి పండుగ పూర్తయ్యి నెలరోజులు గడుస్తున్నా ఇప్పటికీ రైతులకు పరిహారం అందని పరిస్థితి. ఖరీఫ్‌లో అరుగాలం పండించిన పంట చేతికొచ్చే సమయంలో దెబ్బతిన డంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎకరాకు రూ.35 వేలకు పైగా పెట్టుబడులు పెట్టిన రైతులకు చిల్లిగవ్వ చేతికందని పరిస్థితి ఏర్పడింది. రెండెకరాలు సాగుచేసిన రైతు దాదాపు రూ.70 వేలకు పైగా నష్టపోగా, ఐదెకరాలు సాగుచేసిన రైతు దాదాపు రూ.రెండు లక్షల వరకూ నష్టాన్ని చవిచూశారు. జిల్లాలో 80 శాతం సాగు కౌలు రైతులే చేస్తున్నారు. దీంతో కౌలు రైతులకు కోలుకో లేని దెబ్బతగలింది. ఖరీఫ్ దెబ్బతినడంతో రైతుల కు చేతిలో చిల్లిగవ్వలేకుండా పోయింది. దీంతో దాళ్వాపెట్టుబడుల కోసం నానా ఇబ్బందులు పడు తున్నారు. పంట నష్టం అందిస్తే ఎదురుచూస్తున్నాడు. ప్రభుత్వం మాత్రం రైతు లను పరిహారం అందించకుండా పరిహసిస్తున్న దుస్థితి కొనసాగుతోంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడితే ఎన్నికలు పూర్తయ్యి కొత్త ప్రభుత్వం కొలువుదీరే వరకూ రైతులకు పంట నష్ట పరిహారం అందే అవకాశం లేకుండా పోనుంది. దీంతో నష్ట పరిహారం వెంటనే విడుదల చేసి రైతులకు అండగా నిలవాలని అన్నదాత కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పంట నష్ట పరిహారం వెంట నే విడుదల చేయాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.

ఖరీఫ్ సీజన్‌లో ఏర్పడిన వర్షాభావ పరిస్థితు లతో ఏలూరు జిల్లాలో తీవ్ర కరువు ఏర్పడింది. చింతలపూడి, చాట్రాయి, కామవరపుకోట, ద్వారకాతిరుమల, బుట్టాయగూడెం వంటి అనేక మండలాల్లో రైతులు తీవ్ర దుర్భిక్ష పరిస్థితిని ఎదుర్కొన్నారు. సాగునీరు లేక పంటలు ఎండిపోవడంతో పశువుల మేతగా వదిలేయాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారుల లెక్కల ప్రకారం కరువు నేపథ్యంలో దాదాపు 12 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు తేల్చారు. ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, చింతలపూడి ఎమ్మెల్యే ఎలిజా, మిగిలిన ప్రజాప్రతినిధులు దెబ్బతిన్న పంటలను పరిశీలించి పరిహారం అందేలా చేస్తామని రైతుల కు మాటిచ్చారు. జిల్లాలో ఏ ఒక్క మండలాన్నీ కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించలేదు. నిబంధనల పేరుతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం కూడా ఇవ్వని పరిస్థితి నెలకొంది. కరువుతో దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

# యూనివర్శిటీ వీసీ దరఖాస్తుల వడపోత

**హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15:** తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీల వైస్ చాన్సలర్ల పదవీకాలం ముగియనుం డటంతో కొత్త వీసీ నియామకం ప్రక్రియ జోరుగా కొనసాగుతుంది. తెలంగాణలోని యూనివర్సిటీల్లో వైస్ చాన్స లర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీచేసింది. పది యూనివర్సిటీలకు సంబంధించి వీసీ పోస్టుల కోసం హైయర్ ఎడ్యూకేషన్ కౌన్సిల్ దరఖాస్తులు స్వీకరించింది. దీంతో పెద్ద ఎత్తున దరఖాస్తులు వెల్లువెత్తా యి. ఉస్మానియా యూనివర్సిటీ,పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సి టీ, డాక్టర్ బి.అర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, జేఎన్టీయూ, కాకతీయ యూనివర్సిటీ, మహాత్మా గాంధీ యూనివర్సిటీ వీసీల పోస్టులకుదరఖాస్తులు ఆహ్వానించింది ఉన్నతవిద్యా మండలి. అలాగే, శాతవాహన యూనివర్సిటీ, తెలంగాణ యూనివర్సిటీ, పాలమూరు యూనివర్సిటీ, జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీల వీసీల పోస్టులకు దరఖాస్తులుస్వీకరించింది. జనవరి 28 నుంచి ఫిబ్రవరి 12 వరకు అప్లికేషన్లు తీసుకోగా పది విశ్వవిద్యాలయాలకు గానూ 1,382 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తుల్లో కొంతమంది ఒక్క యునివర్సిటీ వీసీ కాకుండా , ఏదో ఒక యూనివర్సిటీకి రాకపోతుందా అని, రెండు అంతకుమించి వర్సిటీ వీసీ పోస్టుల కోసం కూడా దరఖాస్తు చేసుకున్నారు. అత్యధికంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటికి 208 అప్లికేషన్లు రాగా, కనిష్టంగా జేఎన్ఏఎఫ్ఏయూకు 51 దరఖాస్తులు వచ్చాయి. యూనివర్సిటీల వారీగా వచ్చిన అప్లికేషన్లు:ఉస్మానియా యూనివర్సిటీ: 193, పాలమూరు యూనివర్సిటీ: 159,మహాత్మాగాంధీ యూనివర్సిటీ: 157, శాతవాహన యూనివర్సిటీ: 158, తెలంగాణ యూనివర్సిటీ : 135, పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ: 66, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ: 208, జేఎన్టీయూ-హైదరాబాద్: 106, జేఎన్ఏఎఫ్ఏయూ: 51.

వీసీ దరఖాస్తుల స్వీకరణ ముగియడంతో వాటి స్క్రూటిని ప్రక్రియను ఉన్నత విద్యా మండలి ప్రారంభించింది. వీటిని వడపోసి ప్రభుత్వానికి నివేదించనుంది. దీనికి అనుగుణంగా వైస్ చాన్సలర్ సెర్చ్ కమిటీ ఏర్పాటుప్రక్రియను కూడా ప్రారంభించారు. విశ్వవిద్యాలయాల్లో ఎగ్జిక్యూటివ్ కమిటీల సమావేశాలు జరిపి, నామినీల నియామకం పూర్తి చేస్తారు. నామినిల కోసం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం లేఖరాశారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి నామినిల జాబితా రాగానే ముగ్గురు సభ్యులతో యునివర్సిటీకి ఒక సెర్చ కమిటీ నియమిస్తారు. ఆ తర్వాత వీసీ పోస్టుల కోసం వచ్చి దరఖాస్తుల్లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియస్టార్ట్ అవుతుంది. వైస్ చాన్సల ర్లను నియామకాన్ని వేగవంతంగా పూర్తి చేసి విశ్వవిద్యాలయాల్లోని సమస్యలకు చెక్ పెట్టాలని సర్కార్ భావిస్తోంది.

# చిత్తూరులో అంతా తికమక... మకతిక...

**తిరుపతి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15:** వైసీపీలో ఎమ్మెల్యేల అజ్ఞాతం. టిడిపిలో కనిపించని నాయకత్వం. ఇది ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రెండు ప్రధాన పార్టీల్లో పరిస్థితి. టికెట్ దక్కని వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యేలు కొందరు మౌనం వీడక పోగా, అంతుచిక్కని ఎమ్మెల్యేల అంతరంగం పార్టీ కేడర్ కు అర్థం కాక పోతోంది. భవిష్యత్తు కార్యాచరణకు ఒకరిద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు సిద్దం కాగా, టీడీపీలో లీడర్‌షిప్ లేని చోట్ల ఆ పార్టీ తంటాలు పడుతోంది. రెండు పార్టీల తిరకాసు ఇలా ఉంటే జనసేన ఎక్కడ సీన్ లో ఉండాలో తెలియక తికమక పడుతోంది.ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ ? టీడీపీకే కాదు జనసేనకు ఇంపార్టెంట్ జిల్లానే. ఒకవైపు టీడీపీ అధినేత చంద్రబాబు సొంత జిల్లా కావడం, బాబుకు ప్రధాన రాజకీయ ప్రత్యర్థిగా మంత్రి పెద్దిరెడ్డి కొనసాగుతుండటంతో పార్టీలకే కాదు నాయకులకు కూడా చిత్తూరు జిల్లా టాప్ ప్రియారిటీ అయ్యింది. దీంతో 2024 సార్వత్రిక ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారిపోతున్నాయి. 14 అసెంబ్లీ స్థానాలతో పాటు మూడు పార్లమెంట్ స్థానాల పరిధిలో ఉన్న ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైసీపీ టీడీపీ మధ్యనే ఫైట్ ఉండబోతుందట. 2019 ఎన్నికల్లో కుప్పంలో చంద్రబాబు మినహా అన్ని సీట్లు వైసీపీ కైవసం చేసుకుంది. 13 అసెంబ్లీ, 3 పార్లమెంట్ స్థానాలను దక్కించుకున్న వైసీపీ ఇప్పుడు జిల్లాలో కుప్పం సహా అన్ని సీట్లు తమవే అంటోందట. కుప్పంలో చంద్రబాబు ఓటమి తప్పదంటోంది అధికార పార్టీ వైసీపీ. ఇక, తెలుగుదేశం పార్టీ కూడా అదే దూకుడును ప్రదర్శిస్తోంది. మంత్రి పెద్దిరెడ్డి పుంగనూరులో ఎలా గెలుస్తాడో చూస్తానని సవాల్ చేస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబు సొంత జిల్లాపై పట్టు సాధించేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఇక రెండు ప్రధాన పార్టీలోని అగ్రనేతల మాటల యుద్ధం ఇలా కొనసాగుతుంటే టికెట్ల కేటాయింపు రెండు పార్టీల్లోనూ గందరగోళ పరిస్థితులకు కారణం అయ్యింది. వైసీపీలో టికెట్లు దక్కని ఎమ్మెల్యేల అంతరంగం అంతుచిక్కనిదైంది. ఇప్పటి దాకా టికెట్ దక్కని చిత్తూరు, మదనపల్లి, సత్యవేడు, పూతలపట్టు సిట్టింగ్ ఎమ్మెల్యేలు నలుగురి భవితవ్యంపై కేడర్ లో పెద్ద చర్చనే నడుస్తోంది. సత్యవేడు వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సురేష్‌కు తిరుపతి పార్లమెంట్ అభ్యర్థిగా వైసీపీ అధిష్టానం ప్రకటించినా కినుకు వహించిన ఆదిమూలం పార్టీకి దూరం అయ్యారు. ఇప్పటికే టీడీపీ హై కమాండ్ తో టచ్ లోకి వెళ్ళిన సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం ఇక అధికారికంగా పార్టీ తీర్థం పుచ్చుకోవాల్సి ఉంది. మరోవైపు పూతలపట్టు వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే ఎం ఎస్ బాబు పరిస్థితి కూడా ఇదే. ఎమ్మెస్ బాబును తప్పించిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ కు అవకాశం కల్పించింది. దీంతో అలక బూనిన ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు వైసీపీ అధిష్టానంపై తిరుగుబాటు ప్రకటించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు మంతనాలు సాగిస్తున్నారట.ఇక గత కొద్దిరోజులుగా అజ్ఞాతంలో ఉన్న మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా భవిష్యత్తు కార్యాచరణ ఎంటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. మదనపల్లి వైసీపీ సమన్వయకర్తగా నిషార్ అహమ్మద్ ను ప్రకటించినప్పటి నుంచి పార్టీకి, ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్యే నవాజ్ భాషా దూరంగా ఉన్నారు. మదనపల్లిలో అన్ని పార్టీల్లోనూ లీడర్స్ వెయిటింగ్ లో ఉండడంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో నవాజ్ బాషా అజ్ఞాతంలో ఉన్నట్టు తెలుస్తోంది. చిత్తూరు సిట్టింగ్ ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులును పక్కన పెట్టి, ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి ని చిత్తూరు వైసీపీ సమన్వయకర్తను చేయడంతో శ్రీనివాసులుకు భంగపాటు తప్పలేదు. దీంతో ఇప్పుడు అరణి శ్రీనివాసులు భవితవ్యం ఏంటన్న చర్చ పార్టీ కేడర్, అనుచరుల మెదళ్లను తొలచి వేస్తోంది.రాజ్యసభ అభ్యర్థుల జాబితాలో ఛాన్స్ దక్కకపోవడంతో తీవ్ర సంతృప్తితో ఉన్న చిత్తూరు ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు పార్టీ కేడర్ కు, అనుచరులకు దూరంగా ఉన్నారు. దీంతో చిత్తూరు సిట్టింగ్ ఎమ్మెల్యేగా అరణి శ్రీనివాసులు నెక్స్ట్ స్టెప్ అర్థం కాని పరిస్థితి. అయితే అరణి శ్రీనివాసులకు మొండి చేయి చూపడంతో టికెట్ల కేటాయింపులో బలిజలకు అన్యాయం జరిగిందంటూ చిత్తూరులో జిల్లా బలిజ సంఘం నేతల భేటీ కాగా టీడీపీలోనూ పలుచోట్ల ఇదే గందరగోళం నెలకొంది. పొత్తుల విషయంలో స్పష్టత లేకపోవడంతో అభ్యర్థుల ప్రకటన అంశం దోబూచులాడుతోంది.ఇప్పటికే కొన్ని చోట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు ఉన్నా బలమైన ప్రతిపక్షంగా పనిచేయని పరిస్థితి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కొన్ని నియోజకవర్గాల్లో ఉంది. మంత్రి పెద్దిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరులో టీడీపీ గడ్డు పరిస్థితినే ఎదుర్కొంటుంది. ఈ ఎన్నికల్లో పెద్దిరెడ్డి ఎలా గెలుస్తాడో చూస్తామంటున్న టీడీపీ పుంగనూరు ఇంచార్జ్ గా చల్లా రామచంద్రారెడ్డిని నియమించింది. పెద్దిరెడ్డి లాంటి బలమైన నాయకుడికి ధీటైన నాయకత్వం ఇవ్వాలనుకుంటున్న టీడీపీ అక్కడ ఎదిగేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. పార్టీ కార్యక్రమాలు నిర్వహించేందుకు టీడీపీ ఆఫీసును ఏర్పాటు చేసుకునేందుకే ఇబ్బంది పడ్డ ఆపార్టీ రానున్న ఎన్నికల్లో పెద్దిరెడ్డిని ఎలా ఎదుర్కోవాలో వ్యూహాలను రచిస్తోంది. ఎన్నికల నాటికి ఎలాగైనా పెద్దిరెడ్డి హవాను నిలువరించే ప్రయత్నం చేసేందుకు టిడిపి కష్టపడుతోంది. ఇక మదనపల్లిలో తెలుగుదేశం పార్టీకి బలమైన క్యాడర్ ఉన్నా లీడర్ల మధ్య ఆధిపత్య పోరు పార్టీకి తలనొప్పిగా మారింది. టికెట్టును ఆశిస్తున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉండగా మరోవైపు మిత్రపక్షం జనసేన నుంచి కూడా ఇబ్బంది ఎదురవుతోంది. ఇక తంబళ్లపల్లి టీడీపీలోనూ డైలమా కొనసాగుతోంది. మాజీ ఎమ్మెల్యే శంకర్ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నా పార్టీ పట్టు సాధించలేక పోయింది. వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి దూకుడును సమర్థవంతంగా ఎదుర్కొనే నాయకత్వం టీడీపీకి లేక డీలాపడింది. రాబోయే ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఎవరన్న ప్రశ్నకు సమాధానం లేకపోతోంది. మాజీ ఎమ్మెల్యే శంకర్‌కు టికెట్ రాదన్న ప్రచారం కొనసాగుతుండటంతో ఆపార్టీ కేడర్ లో కన్ఫ్యూజన్ కంటిన్యూ అవుతోంది. ఇక చిత్తూరులో టీడీపీకి నాయకత్వమే కరువైంది. గత కొన్నేళ్లుగా పార్టీకి ఇన్‌ఛార్జ్ లేకపోవడంతో కేడర్ అయోమయంలో ఉంది. రెండు నెలల్లో ఎన్నికలకు వెళ్లాల్సిన సమయం ఆసన్నమైనా ఇంకా లీడర్‌ను వెతికే పనిలోనే ఉండటం గడ్డు పరిస్థితికి కారణమైందట. వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులుకు టికెట్ దక్కకపోవడంతో బలిజలంతా ఒక్కటి అవుతున్నట్లు భావిస్తున్న టీడీపీ ఆ సామాజికవర్గం నేత ఎంట్రీ కోసం వేచి చూస్తోంది. మాజీ ఎంపీ డీకే ఆదికేశవులు ఫ్యామిలీ కోసం ప్రయత్నిస్తోంది. మరోవైపు నగరిలోనూ గాలి ముద్దుకృష్ణమ నాయుడు ఫ్యామిలీ పాలిటిక్స్ టీడీపీకి తలనొప్పిగా మారాయి. ఇప్పటికే నగరి టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న గాలి భాను ప్రకాష్ టీడీపీ అభ్యర్థిగా పోటీ దాదాపు ఖరారు కాగా, తమ్ముడు గాలి జగదీష్ పోరు అన్నకు ప్రాణ సంకటంగా మారింది. అన్నదమ్ముల మధ్య ఫైట్ టీడీపీ హై కమాండ్ కు ఇబ్బందిగా మారిందట. ఇక టెంపుల్ సిటీ తిరుపతిలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. నాయకుల మధ్య [redacted] అన్నట్లు పరిస్థితి [redacted]

# ఆయుర్వేద వైద్యం పేరిట మోసం

**హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15:** అంగ్ల వైద్యంతో నయం కానిది.. ఆయుర్వేద వైద్యం తో నయం చేస్తామంటూ నమ్మించి మోసం చేసి రూ.3.50 లక్షలు వసూలు చేసి పరారయ్యాడు మోసగాడు. మధురానగర్ పోలీ సుల కథనం ప్రకారం.. మోతీనగర్ అవంతీ నగర్ లో నివాసముండే వాసా ఛాయాదేవి తీవ్ర వెన్నునొప్పితో బాధపడుతుండేవారు. 20 ఏళ్ల కిందట జరిగిన ఓ ప్రమాదంలో ఆమె వెన్నుముకకు గాయమైంది. అప్పటి నుంచి ఆమె లేచి నిలబడలేని పరిస్థితి. రెండేళ్ల కిందట ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆమె ఇంటి వద్దకు వచ్చాడు. అతడు ఆయుర్వేద వైద్యుడిగా పరిచయం చేసుకొని.. పేరు ఆనంద్ అని చెప్పాడు. వెంగళరావునగర్లోని ధన్వంతరి ఆయుర్వేద సెంటర్ తనదేనని చెప్పాడు. ఆయుర్వేద వైద్య విధానంతో తిరిగి నడిచేలా చేస్తానని ఆమెను నమ్మించాడు. ఆయుర్వేద వైద్యానికి స్వర్ణభస్మం కావాల్సి ఉంటుందని, 3 తులాల బంగారం ఇవ్వాలని కోరారు. దీంతో ఆమె రూ.1.70 లక్షల చెక్ ఇచ్చింది. హిరాయుక్త రస ఔషధం తయారు చేయడా నికి డబ్బు కావాలంటూ.. పలు దఫాలుగా ఆమె వద్ద నుంచి మొత్తం రూ.3.50 లక్షలు వసూలు చేశాడు. అతడు ఇచ్చిన ఔషధాన్ని వాడిన తర్వాత కూడా ఎలాంటి ప్రయోజనం లేకపోగా.. కాళ్ల నొప్పులు ఆమెకు అధికమ య్యాయి. కొద్ది రోజుల తర్వాత అతడి ఇల్లు ఖాళీ చేసి.. ధన్వంతరి ఆయుర్వేదిక్ సెంటర్ బోర్డ్ తిప్పేసి ఉడాయించాడు. చివరికి తాను మోసపోయానని గ్రహించిన బాధితురాలు మంగళవారం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



సంక్రాంతికి రిలీజ్ అయిన సూపర్ స్టార్ మహేష్ బాబు గుంటూరు కారం సినిమా థియేటర్స్ లో ఏవరేజ్ టాక్ సొంతం చేసుకుంది. అయితే మూవీలో కుర్చీ పడతపెట్టి సాంగ్ పెద్ద హిట్ అయ్యింది. అందులో డాన్స్ బీట్స్ కూడా సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి. సూపర్ స్టార్ మహేష్ బాబు కెరియర్ లో కస్టపడి డాన్స్ బీట్స్ ఎక్కువగా చేసిన మూవీ గుంటూరు కారం అని చెప్పాలి. కావాలని కంప్లీట్ కమర్షియల్ ఎంటర్టైనర్ గా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. శ్రీలీలతో పోటీపడి డాన్స్ చేయడానికి మహేష్ బాబు ఈ చిత్రంలో ప్రయత్నం చేశారు. అమె డాన్స్ టాలెంట్ గురించి ప్రీరిలీజ్ ఈవెంట్ లో మహేష్ బాబు ప్రత్యేకంగా ప్రస్తావించి ప్రశంసలు కురిపించారు. ఈ మూవీలో రెండు సార్లు శ్రీలీల తన డాన్స్ టాలెంట్ ని చూపిస్తుంది. ఇటీవల ఈ మూవీ ఓటీటీలో ఐదు భాషలలో రిలీజ్ అయ్యింది. నెట్ ఫ్లిక్స్ లో ప్రస్తుతం గుంటూరు కారం మూవీ ట్రెండింగ్ లో దూసుకుపోతోంది. దానికి కారణం శ్రీలీల డాన్స్ పెర్ఫార్మెన్స్ కూడా. అలాగే ఫ్యామిలీ ఆడియన్స్ కి మూవీ కనెక్ట్ అయ్యింది. ఆదికేశవ, స్కంద, ఎక్స్ట్రార్డినరీ మెన్ సినిమాలతో మూడు డిజాస్టర్ లు గత ఏడాది అమె ఖాతాలో చేరాయి. భగవంత్ కేసరి హిట్ అయిన శ్రీలీలకి యాక్టింగ్ పరంగా ఆ మూవీ పేరు తీసుకొచ్చింది. అయితే గుంటూరు కారం సినిమా ఏవరేజ్ అయిన కూడా శ్రీలీల క్రేజ్ అమాంతం పెంచేసిందని చెప్పాలి. ఇప్పటికే టాలీవుడ్ లో కమర్షియల్ హీరోయిన్ గా నెంబర్ వన్ చైర్ వైపు ఈ బ్యూటీ దూసుకుపోతోంది. గుంటూరు కారం సినిమా ఇప్పుడు ఇతర భాషలలో కూడా అమె క్రేజ్ ఇమేజ్ ని పెంచేసింది. ఫ్యూచర్ లో తెలుగుతో పాటు ఇతర భాషలలో కూడా శ్రీలీల స్టార్ హీరోయిన్ గా దూసుకుపోయే అవకాశం ఉందనే మాట వినిపిస్తోంది. ప్రస్తుతం ఈ అమ్మడు చేతిలో పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ ఒకటి ఉంది. అలాగే రెండు, మూడు సినిమాలు చర్చల దశలో ఉన్నాయి. గౌతమ్ తిన్ననూరి, విజయ్ దేవరకొండ మూవీలో శ్రీలీల హీరోయిన్ కన్ఫర్మ్ అయ్యింది. మరి ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయితేనే ఈమె ఉందో లేదో అనేది తెలుస్తుంది.

## మృణాల్.. అక్కడ కూడా గట్టిగానే లాగుతోంది



సీతారామం సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన అందాల భామ మృణాల్ ఠాకూర్. మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్ అందుకోవడంతో పాటు నటిగా కూడా విమర్శకుల ప్రశంసలు సొంతం చేసుకుంది. అమె బాలీవుడ్ లో ఎందుకు సక్సెస్ ఫుల్ యాక్టర్ అయ్యిందో సీతారామంలో అమె పెర్ఫార్మెన్స్ బట్టి చెప్పొచ్చు. కళ్ళతోనే భావాలని పలికించి అందరి మనస్సులు దోచుకుంది. బయట హాట్ అండ్ గ్లామర్ గా ఉండటానికి మృణాల్ ఠాకూర్ ఇష్టపడుతుంది. అయితే సినిమాలలో మాత్రం ఆమెకి కంప్లీట్ భిన్నమైన క్యారెక్టర్స్ వస్తున్నాయి. గ్లామర్ షో కంటే పెర్ఫార్మెన్స్ కి స్కోప్ ఉన్న పాత్రల కోసం దర్శక, నిర్మాతలు మృణాల్ ఠాకూర్ ని ఎంపిక చేసుకుంటున్నారు. గత ఏడాది నేచురల్ స్టార్ నానికి జోడీగా హాయ్ నాన్నతో మరో సూపర్ హిట్ అందుకుంది. ఇందులో కూడా అమె అద్భుతమైన పెర్ఫార్మెన్స్ తో మెప్పించింది. వరుసగా రెండు సక్సెస్ లు రావడంతో మృణాల్ ఠాకూర్ డిమాండ్ కూడా అమాంతం పెరిగిపోయింది. ఒక్కో సినిమాకి 3 కోట్ల వరకు రెమ్యునరేషన్ తీసుకుంటుందంట. ప్రస్తుతం విజయ్ దేవరకొండకి జోడీగా ఫ్యామిలీ స్టార్ చిత్రంలో మృణాల్ నటించింది. ఈ మూవీ కూడా సక్సెస్ అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పుడు తమిళంలో ఎంట్రీకి రెడీ అవుతోంది. అక్కడ కమల్ హాసన్ ప్రొడక్షన్ లో శింబు హీరోగా తెరకెక్కబోయే సినిమాలో మృణాల్ కి ఛాన్స్ వచ్చింది. ఆ చిత్రం కోసం 3 కోట్ల రెమ్యునరేషన్ ని అమె డిమాండ్ చేస్తుందంట. కమల్ హాసన్ లాంటి స్టార్ హీరో ప్రొడక్షన్ నుంచి వస్తోన్న మూవీ అయిన కూడా తన మార్కెట్ కి తగ్గ రెమ్యునరేషన్ ఇవ్వాల్సిందే అని డిమాండ్ చేస్తుందంట. అలాగే మురుగదాస్ దర్శకత్వంలో శివకార్తికేయన్ హీరోగా తెరకెక్కబోయే పాన్ ఇండియా సినిమా కోసం మృణాల్ ని ఖరారు చేయబోతున్నారంట. ఈ రెండు సినిమాలకి 3 కోట్ల వరకు రెమ్యునరేషన్ ని అమె అందుకుంటుందని తెలుస్తోంది. మృణాల్ ఠాకూర్ ని హీరోయిన్ గా చేసుకుంటే హిందీలో కూడా ఆడియన్స్ ని థియేటర్స్ కి రప్పించడానికి అవకాశం ఉంటుంది. అక్కడ ఇప్పటికే అమె ఎస్టాబ్లిష్ స్టార్ యాక్టర్. అందుకే అమె అడిగిన రెమ్యునరేషన్ ఇవ్వడానికి నిర్మాతలు కూడా సిద్ధం అవుతున్నట్లు టాక్ నడుస్తోంది.

## భైరవ కోనకి సీక్వెల్..ప్రీక్వెల్ కూడా!



యంగ్ హీరో సందీప్ కిషన్ కి సరైన సక్సెస్ పడి చాలా కాలమవుతోంది. కొన్నాళ్లగా యంగ్ హీరోకి విజయం అనేది అందని ద్రాక్షలాగే మారింది. చేస్తోన్న ప్రయత్నాలేవి ఫలించడం లేదు. దీంతో లాభం లేదనుకు న్న యంగ్ హీరో ఇతర హీరోల చిత్రాల్లో కీలక పాత్రలు చేయడం మొదలు పెట్టాడు. వాటిద్వారానైనా సక్సెస్ అవుతున్నాడా? అంటే అదీ కనిపంచడం లేదు. అయినా తాను చేయాల్సిన సోలో ప్రయత్నాలు మాత్రం ఏనాడు అపలేదు. ఈ క్రమంలో సందీప్ కిషన్ కి..వి.ఐ ఆనంద్ మరోసారి తోడయ్యాడు. గతంలో ఇద్దరి కాంబినేషన్ లో 'టైగర్' అనే సినిమా తెరకెక్కింది కానీ అది పెద్దగా ఆడలేదు. అటుపై 'ఊరు పేరు భైరవకోన' అంటూ మరోసారి చేతులు కలిపిన సంగతి తెలిసిందే. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు బాగానే హైప్ తీసుకొస్తున్నాయి. మరోవైపు సినిమాని ముందుగానే తెలుగు రాష్ట్రాల్లో స్పెషల్ షోలు కూడా వేస్తున్నారు. మౌత్ టాక్ పాజిటివ్ గానే కనిపిస్తుంది. మరి సినిమా ఎలా ఉంది అన్నది తెలియాలంటే పూర్తి రివ్యూ రావాల్సిందే. ఈ చిత్రాన్ని 16వ తేదీన రిలీజ్ చేస్తున్నారు. అప్పటివరకూ సినిమా ఎలా ఉంది? అన్నది క్లారిటీ వచ్చే అవకాశం లేదు. ఆ సంగతి పక్కనబెడితే తాజాగాఈ సినిమాకి ప్రీక్వెల్..సీక్వెల్ కూడా ఉందని నిర్మా త రాజేష్ దండా ఓ ఇంటర్వ్యూలో రివీల్ చేసారు. ప్రీక్వెల్..సీక్వెల్ చేసే అవకాశం ఉందని కానీ.. సినిమా చివర్లో ఎలాంటి లీడ్ మాత్రం ఇవ్వలేదన్నారు. డిస్ట్రిబ్యూటర్ గా 12 ఏళ్లు పనిచేసిన తర్వాత నిర్మాణం వైపు వచ్చానన్నారు. హీరో సందీప..డైరెక్టర్ వి.ఐ ఆనంద్ చాలా కాలంగా స్నేహితులమని ఈ కారణంగానే ముగ్గురి కాంబినేషన్ లో సినిమా సాధ్యమైందని తెలిపారు. ఇప్పటికే ఈ సినిమా స్టోరీ లైన్ దర్శకుడు రివీల్ చేసిన సంగతి తెలిసిదే. పురాణలతో ఈ కథని ముడిపెట్టి తెరకెక్కించినట్లు..ఓ కొత్త అంశాన్ని సినిమాలో చర్చించినట్లు తెలిపారు.

## టాలీవుడ్ పై ఇమ్రాన్ హాష్మి సంచలన వ్యాఖ్యలు!



బాలీవుడ్ రొమాంటిక్ హీరో ఇమ్రాన్ హష్మీ గురించి పరిచయం అవసరం లేదు. సీరియల్ కిస్సర్ గా బ్రాండ్ ఇమేజ్ సంపాదించిన ఇమ్రాన్ బాలీవుడ్ లోనే ఓ సంచలనం. కొన్నాళ్ల పాటు సీరియల్ కిస్సర్ ఓ వెలుగు వెలిగిన నటుడు. అయితే అతడి సెకెండ్ ఇన్నింగ్స్ మాత్రం అందకు భిన్నంగా సాగుతుంది.ఆ రకమైన ఇమేజ్ అవసరం లేదనుకున్నాడా? లేక అ రకమైన అవకాశాలు రాక సీరియల్ కిస్సర్ గా చెలరేగులేదా? అన్నది తెలియదు గానీ...సెకెండ్ ఇన్నింగ్స్ లో మాత్రంచాలా సెలెక్టెడ్ గా సినిమాలు చేస్తున్నాడు. దీనికి తోడు కుమారుడు క్యాన్సర్ బారిన పడటంతో వ్యక్తిగతంగా ఎంతో చితికిపోయాడు. ఆ సమయంలో తానెంత క్షోభ పట్టాడో? తెలిసిందే. అలాంటి కొన్ని సన్నివేశాలు ఇమ్రాన్ లో చాలా మార్పులే తీసుకొచ్చాయి. ఇప్పుడీ నయా హీరో టాలీవుడ్ లో కూడా లాంచ్ అవుతోన్న సంగతి తెలిసిందే. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తోన్న 'ఓజీ' చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. గ్యాంగ్ స్టర్ నేపథ్యంలో తెరకెక్కు తోన్న చిత్రంలో ఇమ్రాన్ విలన్ పాత్ర పోషిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఈ విషయా న్ని యూనిట్ ఇంకా రివీల్ చేయలేదు. దీంతో అతడి పాత్ర పై కాస్త సస్పెన్స్ కొనసాగుతోంది. తాజాగా ఇమ్రాన్ హాష్మీ సొంత పరిశ్రమని తక్కువ చేసి టాలీవుడ్ ని హైప్ చేస్తూ చేసిన వ్యాఖ్యలు ఆసక్తిక రంగా మారాయి. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో సౌత్..నార్త్ ఇండస్ట్రీల మధ్య తేడాలేంటి? అంటే ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. సౌత్ ఫిలిం మేకర్స్ బాలీవుడ్ మేకర్స్ కంటే క్రమశిక్షణ కలవారన్నారు. బాలీవుడ్ సినిమాకి డబ్బు విచ్చల విడిగా ఖర్చు చేస్తారని..అవసరం లేకపోయినా ఖర్చు పెడతారని...కానీ సౌత్ లో అలాకాదన్నారు. 'ఓ సినిమాకి ఎంత అవసరమే అంతే ఖర్చుచేస్తారు. అదీ చాలా జాగ్రత్తగా ఖర్చు చేస్తారు. అవసర ఖర్చు ఉండదు. సౌత్ లో ప్రతి రూపాయికి లెక్క ఉంటుంది. ఖర్చు చేసిన డబ్బులు సినిమా రూపంలో కనిపి స్తాయి. వీఎఫ్ ఎక్స్..పాథ్ బ్రేకింగ్ స్టోరీల విషయంలో సౌత్ మేకర్స్ మాకంటే ముందున్నారు' అని అన్నారు. ఇప్పుడీ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. బాలీవుడ్ మేకర్స్ ..నిర్మాతలు కుళ్లుకు నేలాగా కనిపిస్తున్నాయి. మరి ఇమ్రాన్ వ్యాఖ్యలపై బాలీవుడ్ నుంచి ఎవరైనా రియాక్ట్ అవుతారా? అన్నది చూడాలి.

## మురుగదాస్ దర్శకత్వంలో శివ కార్తికేయన్.. షూటింగ్ ప్రారంభం





తమిళ స్టార్ దర్శకుడు మురుగదాస్ గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. తన కెరియర్‌లో ఎన్నో అద్భుత చిత్రాలను తెరకెక్కించాడు. అయన దర్శకత్వంలో వచ్చిన గజిని, తుపాకీ, కత్తి లాంటి సినిమాలు అయితే కోలీవుడ్ ఇండస్ట్రీ హిట్లుగా నిలిచాయి. ఇక తెలుగులో చిరంజీవితో స్టాలిన్.. మహేష్ బాబుతో స్పైడర్ మూవీని తెరకెక్కించారు. హిందీలో కూడా మిస్టర్ ఫర్‌ఫెక్ట్ అమీర్ ఖాన్‌తో గజిని రీమేక్ చేశారు. ఇక చాలా రోజులుగా డైరెక్షన్‌కు దూరంగా ఉంటున్న మురుగదాస్ తాజాగా ఒక ప్రాజెక్ట్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే.కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్‌తో ఓ పాన్ ఇండియా సినిమా చేయబోతున్నాడు మురుగుదాస్. ఎస్‌కే23 అని వస్తున్న ప్రాజెక్ట్ ఎప్పుడెప్పుడు సెట్స్ మీదకు వెళ్తుందా అని శివ కార్తికేయన్ అభిమానులతో పాటు ప్రేక్షకులు కూడా ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. కాగా గురువారం ఈ సినిమా షూటింగ్ చెన్నైలో లాంఛనంగా ప్రారంభమైంది. ఇక అవుట్ అండ్ అవుట్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కన్నన్నట్లు సమాచారం. ఇక ఈ సినిమాలో సప్త సాగర దాచే ఎల్లో(సప్త సాగరాలు దాటి) ఫేమ్ రుక్మిణి వసంత్ కథనాయికగా నటిస్తుంది. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించనున్నాడు. ఈ సినిమాలో మోహన్‌లాల్, విద్యుత్ జమ్‌వాల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## ఆ విషయంలో నేను మారను అలాంటివి చేయడానికి ఎప్పుడూ రెడీ: అనసూయ



జబర్దస్త్ యాంకర్ అనసూయ గత కొద్ది కాలంగా బుల్లితెరకు దూరమై బిగ్ స్క్రీన్‌పై కనిపిస్తున్న విషయం తెలిసిందే. మొదట రామ్ చరణ్ రంగస్థలం చిత్రంలో నటించిన అనసూయకు వరుసగా ఆఫర్లు వస్తున్నాయి. అమె చావు కబురు చల్లగా చిత్రంలో ఐటెం సాంగ్ కూడా చేసింది. అంతేకాకుండా పాత్రు ఎంచుకునే విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటూ బిగ్ స్క్రీన్ పై దూసుకెళ్తుంది.ప్రస్తుతం అనసూయ రజాకార్ చిత్రంలో సీరియస్ రోల్‌లో కనిపించనుంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనసూయ ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఇకపై గ్లామర్ రోల్స్ చేయరా అని యాంకర్ ప్రశ్నించగా.. దానికి అనసూయ స్పందిస్తూ.. " నేను మారలేదు. అయితే ఈ చిత్రం ద్వారా ఎంర్టైరన్‌ని అయ్యాను. నేను మారను స్పెషల్ సాంగ్స్ ఇప్పుడు కూడా చేస్తాను. రజాకార్ మూవీలో పాత్రకు నేను కనెక్ట్ అయి చేశాను. ఇది నిజంగా జరిగిన కథ కావడంతో ఆసక్తి పెరిగింది. నా కోసం ఎలాంటి పాత్ర రాసినా చేస్తాను. కాబట్టి నేను అన్ని రకాల పాత్రలు, గ్లామరస్ రోల్స్ చేయడానికి సిద్ధం" అంటూ చెప్పుకొచ్చింది. కాగా అనసూయ సినిమాల్లో కీలక పాత్రలు చేస్తూనే పలు షాపింగ్ మాల్స్ ఓపెనింగ్స్‌కు వెళ్తూ చేతినిండా డబ్బు సంపాదిస్తోంది. అలాగే సోషల్ మీడియాలోనూ యాక్టీవ్‌గా ఉంటూ పలు పోస్టులతో అభిమానులకు దగ్గరవుతుంది. అలాగే కొన్నిసార్లు తన హాట్ ఫొటోలను షేర్ చేసి ట్రోల్స్‌ను సైతం ఎదుర్కోంటుంది. అయినప్పటికీ తనదైన స్టైల్లో స్పందిస్తూ తనను ట్రోల్ చేసేవారికి గట్టిగా సమాధామిస్తుంది. అనసూయ ఏ పోస్ట్ పెట్టినా నిమిషాల్లో వైరల్ అవుతోంది.



# కరీంనగర్ లో పాగా వేసేది ఎవరు..?

కరీంనగర్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: పార్లమెంటు ఎన్నికలకు గడువు సమీపిస్తోంది. దీంతో తెలంగాణలో మూడు ప్రధాన పార్టీలు ఎన్నికలపై దృష్టి సారించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో ఉత్సాహంగా ఉన్న కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల్లోనూ మెజారిటీ స్థానాలు గెలుస్తామని ధీమాతో ఉంది. ఇక గత ఎన్నికల్లో అనూహ్యంగా నాలుగు ఎంపీ సీట్లు గెలిచిన బీజేపీ ఈసారి మరో నాలుగు అంటే మొత్తం 8 స్థానాలు గెలవాలని భావిస్తోంది. ఈమేరకు వ్యూహరచన చేస్తోంది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయి డీలా పడిన బీఆర్ఎస్.. లోక్‌సభ ఎన్నికల్లో అయినా గెలిచి పరువు, పార్టీని కాపాడుకోవాలనుకుంటోంది. ఈమేరకు గులాబీ పార్టీ తరఫున కేసీఆర్, హరీశ్‌రావు పార్టీ బలోపేతం కోసం శ్రమిస్తున్నారు.కరీంనగర్ ఉద్యమాలకు పురిటి గడ్డ. మలి విడత తెలంగాణ ఉద్యమానికి ఊపిరులు ఊదిన గడ్డ. రెండు దశాబ్దాలుగా కరీంనగర్ బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా ఇక్కడి నుంచి పోటీచేసి గెలిచి తెలంగాణ ఉద్యమానికి మంరిత ఊపు తెచ్చారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత 2014లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ విజయం సాధించారు. అయితే 2019లో ఇక్కడ అనూహ్యంగా బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ విజయం సాధించారు. దీంతో బీర్ఎస్‌కు కంచుకోటగా ఉన్న కరీంనగర్‌లో కమలం జెండా తొలిసారి పాతినట్లయింది.కరీంనగర్ నుంచి ఈసారి బీజేపీ, బీఆర్ఎస్ నుంచి పాత కాపులే బరిలో ఉంటారని తెలుస్తోంది. బీఆర్ఎస్ నుంచి వినోద్‌కుమార్ పోటీ చేస్తారని ఇటీవలే ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. ఇక బీజేపీ నుంచి కూడా సంజయ్ బరిలో ఉండడం ఖాయమైనట్లు సమాచారం. అయితే ఆ పార్టీలో ఉదయ్‌నందన్‌రెడ్డి కూడా టికెట్ కోసం పోటీ పడుతున్నారు. కానీ, బీజేపీ అధిష్టానం సంజయ్‌వైపే మొగ్గు చూసే అవకాశం ఉంది. ఒకవేళ సంజయ్‌కు జహీరాబాద్ టికెట్ ఇస్తే, కరీనంగర్‌ను ఉదయ్‌నందర్‌రెడ్డిని పోటీకి దించే అవకాశం ఉంది. ఇక కాంగ్రెస్ మాత్రం కొత్త అభ్యర్థి వేటలో పడింది. గతంలో ఇక్కడ ఎంపీగా పోటీ చేసిన పొన్నం ప్రభాకర్ అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ నుంచి గెలిచారు. దీంతో అయన పోటీ చేసే అవకాశం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన పురుమళ్ల శ్రీనివాస్, రాజేందర్‌రెడ్డి పేర్లు గటిగా వినిపిస్తున్నాయి. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కూడా బరిలో దింపే అవకాశం ఉంది.ఇక కరీంనగర్ బరిలో ప్రధాన పోటీ బీఆర్ఎస్, బీజేపీ మధ్యే ఉంటుందని అంతా భావిస్తున్నారు. అయితే ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినందున గట్టి పోటీ ఉంటుందని భావిస్తున్నారు. ఇటీవల బీఆర్ఎస్ నిర్వహించిన అంతర్గత సర్వేలో బీజేపీనే మళ్లీ గెలుస్తుందని తేలిందట. ఇంకో షాకింగ్ విషయం ఏమిటంటే.. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్ మూడో స్థానానికి పరిమితమవుతాడని తేలిందట. దీంతో గులాబీ నేతల్లో టెన్షన్ కనిపిస్తోంది.కరీంనగర్ పార్లమెంటు పరిధిలో కాపు ఓట్లే కీలకంగా మారనున్నాయి. బండి సంజయ్ మున్నూరు కాపు సామాజికవర్గానికి చెందిన నేత. బీసీ నేతగా అయనకు కాపులతోపాటు, ముదిరాజ్‌లు, పద్మశాలీలు, యాదవులు మద్దతు ఇస్తున్నారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని మోదీ ప్రకటించిన నేపథ్యంలో మాదిగలు బీజేపీకే మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. ఇక వినోద్‌కుమార్ వెలమ జామాజికవర్గం నేత. కరీంనగర్ ఒకప్పుడు వెలమలకు అడ్డా. అయితే దొరల ఆధిపత్యం ఏమిటి అన్న భావన సొంత పార్టీలోనే నెలకొంది. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లోటమి, పార్టీ అధిష్టాన పట్టించుకోవడం లేదని కేడర్‌లో ఉన్న అసంతృప్తి ఆ పార్టీ అభ్యర్థికి మైనస్ పాయింట్లుగా మారాయి. ఇక కాంగ్రెస్ రెడ్డి అభ్యర్థిని నిలపాలని భావిస్తోంది. అదే సమయంలో వెలిచాల జగపతిరావు తనయుడు రాజేందర్‌రావు కాంగ్రెస్ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే ఈయన కూడా వెలమ సామాజికవర్గం నేతనే. ఇక కాంగ్రెస్ కరీనంగర్‌లో ఉన్న రెడ్డి ఓటర్లు, మైనారిటీ ఓటర్లను నమ్ముకుంది. అందుకే రెడ్డి సామాజికవర్గం నేతను బరిలో నిలపాలని భావిస్తోంది. అయితే జీవన్‌రెడ్డికి టికెట్ ఇవ్వొచ్చని ప్రచారం జరుగుతోంది. అయితే అగ్రవర్ణ నేతల నడుమ బీజేపీ లాభ పడవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఈసారి జాతీయ పార్టీల అభ్యర్థులనే గెలిపిస్తారని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రాంతీ బీఆర్ఎస్‌కు అవకాశం దక్కక పోవచ్చని అంచనా వేస్తున్నారు.

# గిన్నిస్‌లో యాదాద్రి జిల్లా వాసి ఘనత



యాదాద్రి యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: పట్టుదలతో అనేక సాహస విన్యాసాలు చేస్తున్న గ్రామీణ వాసి ఏకంగా నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డులను సొంతం చేసుకొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన పనికెర క్రాంతి(36) ఫిబ్రవరి 2 నుంచి 6 వరకు ఇటలీలోని మిలాన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రికార్డు సృష్టించారు. 8న న్యాయనిర్ణేతలు నాలుగు గిన్నిస్ వరల్డ్ రికార్డుల్లో విజయం సాధించినట్లు ప్రకటించి, ధ్రువపత్రాలను అందజేశారు. తిరుగుతున్న 35 టేబుల్ ఫ్యాన్లను 60 సెకన్లలో నాలుకతో అపడం గత రికార్డు కాగా క్రాంతి 57 ఫ్యాన్లు అపారు. గొంతులో కత్తులు దింపుకొని 1,696 కిలోల బరువును 5 మీటర్ల దూరం లాగడం ఇప్పటిదాకా ఉన్న రికార్డు కాగా క్రాంతి 1,944 కిలోల బరువును లాగి దానిని అధిగమించారు. 360 డిగ్రీల సెల్సియస్ వేడిలో మరుగుతున్న నూనెలో 12 చికెన్ ముక్కలను చేతితో బయటకు తీయడం ఇప్పటిదాకా ఉన్న రికార్డు. క్రాంతి అలా 17 చికెన్ ముక్కలను బయటకు తీశారు. ముక్కులో నాలుగు అంగుళాల మేకులు దించుకునే అంశంలో ఇప్పటిదాకా ఎలాంటి రికార్డూ లేదు. క్రాంతి 60 సెకన్లలో తన ముక్కు లోపలికి నాలుగు అంగుళాల 22 ఇనుప మేకులను రక్తపు చుక్క రాకుండా సుత్తితో కొట్టి లోపలికి దించుకొని రికార్డు సృష్టించారు. 'గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించాలన్న తపన నాకు ఎప్పటి నుంచో ఉంది.' అని క్రాంతి తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తును నిర్మాణంలో కళాశాల ప్రాంగణం కీలకం

### పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు



రామగుండం యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: సీనియర్ జూనియర్ అనే బెదంలేకుండ సోదరులుగా మార్గదర్శకంగా ఉంటు ర్యాగింగ్ రహిత కళాశాల ప్రాంగణంగా మార్చాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాసులు అన్నారు.గోదావరిఖని లోని మెడికల్ కాలేజీ లో యాంటీ ర్యాగింగ్ యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమంలో ఎం. శ్రీనివాసులు (డిఐజి ) విద్యార్థులకు ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ పై యాంటీ ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి అవగాహన సదస్సుకు హాజరైన విద్యార్థుల చేత యాంటీ ర్యాగింగ్ ప్రతిజ్ఞ ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులను ఉద్దేశించి కమిషనర్ మాట్లాడుతూ బాధ్యతలు తీసుకున్న రోజునే మెడికల్ కళాశాలలో ర్యాగింగ్ ఘటన తనను కలిపివేసిందని వెంటనే మెడికల్ కళాశాల విద్యార్థులకు కౌన్సిలింగ్ సలహాలు ఇవ్వడమే కాకుండా భవిష్యత్తులో ర్యాగింగ్ లాంటి చర్యలకు పాల్పడకూడదని ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యార్దుల భవిష్యత్తును నిర్మించడంలో కళాశాల క్యాంపస్ కీలక పాత్ర పోషిస్తుందని అలాంటి విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కళాశాలలు విద్యార్థుల మధ్య సుహృద్భావ వాతావరణం ఉండేలా చూసుకోవాలని అయన సూచించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు అన్ని విద్యాసంస్థల ఆధ్వర్యంలో ర్యాగింగ్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాల నిర్వహిస్తామన్నారు. ర్యాగింగ్ పాల్పడడం వల్ల విద్యార్థుల భవిష్యత్తును పాడుచేసుకునే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు తమ జూనియర్‌లను సోదరులుగా గైడ్ లాగా పెద్ద మనిషి లగా ఉంటూ వారికి అండగా ఉండాలని వారికి సహకరించాలని విద్యార్థులకు సూచించారు. ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం ర్యాగింగ్ శిక్షార్హమైన నేరమని అయన పేర్కొన్నారు. అన్ని కళాశాలలో షీ టీమ్ బృందాలు మఫ్టిల్లో తిరుగుతూ బాడీ కెమెరాలతో రికార్డ్ చేస్తూ నిరంతర నిఘా ఉంటుందన్నారు. ఎలాంటి అకతాయి పనులు గాని ర్యాగింగ్ ఈవ్ టిసింగ్ వంటి చేసినట్లయితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నిరంతరం డేగ కళ్ళతో నిఘా ఉంటుందన్నారు. అనంతరం పోలీస్ అధికారులు మెడికల్ కళాశాల సిబ్బంది విద్యార్థులతో కలిసి "ర్యాగింగ్ అనేది నేరం" అనే వార్నింగ్ పోస్టర్ ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డివిజనల్ కమిషనర్ పోలిస్ డా.ఎం.చేతన రామగుండం రిమ్స్ ప్రిన్సిపాల్ డా.హిమబిందు సింగ్ ప్రాసిక్యూటర్ ఎం.జ్యోతి పెద్దపల్లి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ నుండి చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ నుచ్చు శ్రీనివాస్ కమలాకర్ పెద్దపల్లి గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రమోదరావు మహిళ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ షీ టీం ఎస్సైలు రాజేంద్రప్రసాద్ హైమ గోదావరిఖని వన్ టౌన్ ఎస్సైలు శరణ్య సుగుణాకర్ స్వామి షీ టీమ్ సభ్యులు మెడికల్ కళాశాల ప్రొఫెసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీని ప్రక్షాళన చేయండి..! : ఎమ్మెల్యే



భైంసా యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15: శాసన సభ్యుని హోదాలో గురువారం రామారావు పటేల్ మొట్టమొదటి సారిగా తాలూకా సమస్యలపై అసెంబ్లీలో తన గళాన్ని వినిపించారు. ప్రతిష్ఠాత్మక బాసర ట్రిపుల్‌ఐటీకి అవినీతి చెదలు పట్టాయని, ప్రక్షాళన చేయాలని స్పీకర్ సమక్షంలో తెలియజేశారు. గత ఎనిమిదేళ్లుగా ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్లతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అవినీతికి పాల్పడిన వీసీని తొలగించాలన్నారు. 8700 మంది విద్యార్థులున్న ట్రిపుల్‌ఐటీలో సమస్యలు రాజ్యమేలుతున్నాయని, డైరెక్టర్కు ఎలాంటి అధికారాలు ఇవ్వకపోవడంతో పాలన కుంటుపడిందన్నారు. 18 నెలలుగా వీసీ పర్యవేక్షణ లేదన్నారు. కళాశాలల్లోని తరగతి గదుల్లో విద్యార్థులకు సెల్ ఫోన్లు అలో చేయవద్దని, ఈ నిబంధనను పకడ్బందీగా అమలు చేయడం లేదన్నారు. హాస్టల్ రూమ్స్ లో ఒక్కో రూమ్ లో ముగ్గురు బాలికలు ఉండడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. యూనివర్సిటీలో గత ప్రభుత్వ హాయాంలో అత్మహత్యలు పెరిగిపోయాయన్నారు. హాస్టల్లో బాత్రూమ్లు సరిగ్గా లేవని, భోజన వ్యవస్థ అధ్వాన్నంగా ఉందన్నారు. రూ. 12కోట్లతో సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేసిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని, దీనిపై విచారణ జరపాలని,14 ఏళ్లుగా భవనాలకు పెయింటింగ్ లేక అధ్వాన్నంగా మారిందన్నారు. విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లు పంపిణీ చేయాలన్నారు. గత ప్రభుత్వం బాసర అలయ పునర్నిర్మాణానికి రూ. 50కోట్లు ఇచ్చినట్టే ఇచ్చి రూ. 42 కోట్లను వెనక్కి తీసుకుందని తక్షణమే నిధులు మంజూరు చేసి అలయ పునర్నిర్మాణం చేపట్టాలన్నారు. పల్సీకర్ రంగారావు ప్రాజెక్టు మూలంగా గుండె గాం వాసులు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారని, పునరావాసం కింద కేవలం కాగితాలకు మాత్రమే గత ప్రభుత్వం రూ. 90కోట్లు మంజూరు చేసిన ఇప్పటి వరకు బాధితులకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. ముధోల్ తాలూకా పలు మండలాల్లో వడగళ్ల వానతో వెయ్యికి పైగా ఎకరాల్లో నష్టం జరిగిందని, సర్వే చేయించి రైతులను పరిహారం ఇవ్వాలని కోరారు.

# కేసీఆర్ ఎందుకు అసెంబ్లీకి వెళ్ళడం లేదు?

**ఫిల్లర్లు కుంగిపోతే కొంపలు మునిగిపోయాయా అంటారా..?**
**సీపీఐ పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ**



హైదరాబాద్, : ఫిల్లర్లు కుంగిపోతే కొంపలు మునిగిపోయాయా అంటారా..? అని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ కేసీఆర్ పై ఫైర్ అయ్యారు. కేసీఆర్ అహంభావం, అవినీతి వల్లే.. ఉద్యమ పార్టీకి కూడా ప్రజలు బుద్ధి చెప్పారని తెలిపారు. ఫిల్లర్లు కుంగిపోతే కొంపలు మునిగిపోయాయా అనడమెంటి కేసీఆర్ అంటూ మండిపడ్డారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా చేశావా.. చెపరాసి నౌకరీ చేశావా? అని ప్రశ్నించారు. అసెంబ్లీకి ఎన్నికైన శాసనసభ్యులు శాశ్వతంగా రామని బైకాట్ చేయడమెంటి అంటూ మండిపడ్డారు. కేసీఆర్ ఎందుకు పోటీ చేశారు.. ఎందుకు అసెంబ్లీకి వెళ్ళడం లేదు? అని ప్రశ్నించారు. ప్రజా సంపాదనను పందికొక్కులా తింటూ అసెంబ్లీకి పోవడం లేదని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అసెంబ్లీ నుంచి గెంటివేసిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని తెలిపారు. తెలంగాణ భాజపా బాగా తెలివైనది.. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిపై సిబిఐకీ అప్పగించాలని కోరుతుందన్నారు. సీబీఐకి కేసు అప్పగించి మ్యానేజ్ చెయ్యాలి అనుకుంటుందన్నారు. తెలంగాణ బిజెపి కేసీఆర్ ను కాపాడే ప్రయత్నం చేస్తుందన్నారు.వేల కోట్ల అవినీతికి కేసీఆర్ బాధ్యుడు..కేసీఆర్ అవినీతిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మొన్నటి దాకా భారాస వ్యక్తే ముఖ్యమంత్రిగా ఉన్నారు.. అవినీతి చేసింది బీఆర్ఎస్ నేతలే అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి పదవి ఇస్తే అభివృద్ధి చేస్తామని హరీష్ రావు అనడం సిగ్గు చేటని మండిపడ్డారు. ముఖ్యమంత్రి కావాలని బీఆర్ఎస్ తపన పడుతుందని అగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు తలకాయ లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రెండు నెలలు కాకముందే ప్రభుత్వంపై విమర్శలు చేయడం బీఆర్ఎస్ పతనానికి పరాకాష్ట అన్నారు. ఎలక్టోరల్ బాండ్ల విషయంలో సుప్రీంకోర్టు తీర్పుని స్వాగతిస్తున్నామని, ఏ పార్టీ అధికారంలో ఉంటే వారికి ఎలక్ట్రోలు బాండ్ల రూపంలో నల్ల డబ్బు చేరుతుందన్నారు. ఈ దేశంలో బీజేపీకి, కాంగ్రెస్ పార్టీ లేకే ఎలక్ట్రోడ్లో బాండ్ల రూపంలో ఎక్కువ మొత్తంలో చేరిందన్నారు. కేంద్రం ఇచ్చిన హామీలను విస్మరించడంతో రైతులు అందోళన చేపట్టారన్నారు. దేవులను ఒక వైపు పూజిస్తూ..మరో వైపు రైతులను చితకబాదుతున్నారని మండిపడ్డారు. మోదీకి ఏ దేవుడైన రైతులను చితక బాదమని చెప్పారా? అని ప్రశ్నించారు.పురాతనమైన దేవాలయాలను, మసీదులను మోదీ తొవ్విస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ పునాదులను తవ్వే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు గోతులు తొవ్వడమే అవుతుందని అన్నారు. మోదీ ప్రభుత్వం పట్ల ప్రజలు సానుకూల దృక్పథంతో ఉంటే .. ఎందుకు ఇతర పార్టీల ప్రభుత్వాలను కూలదోస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి జగన్ బానిస కాబట్టి ఆ ప్రభుత్వం జోలికి పోలేదన్నారు. కోడికత్తి పేరుతో జగన్ నాటకాలు అడార అరోపించారు. భారత దేశం చరిత్రలో బెయిల్ పై సుధీర్ఘకాలంగా బయట ఉన్న వ్యక్తి జగన్ అన్నారు. 17ఏ కేసు పెండింగ్ లో ఉంది కాబట్టి చంద్రబాబు కేంద్రానికి దాసోహం అంటున్నారని తెలిపారు. టిడిపి,వైసిపి రెండు పార్టీలు కేంద్రంలో భాజపాకు మద్దతు ఇస్తున్నాయన్నారు. రాష్ట్రంలో మాత్రం కొట్లాడుకుంటూ పరోక్షంగా సహకరించుకుంటున్నాయని తెలిపారు. విభజన హామీలను ఒక్కటి కూడా కేంద్రం అమలు చేయలేదన్నారు. జగన్, చంద్రబాబు తమ తప్పులను కప్పిపుచ్చుకొనేందుకు తెలుగు ప్రజల అత్మ గౌరవాన్ని బిజెపి తాకట్టు పెట్టారని మండిపడ్డారు.

# 'రఫా'ను వీడుతున్న పాలస్తీనియన్లు



గాజా : ఇజ్రాయిల్ వైమానిక, భూతల దాడులను పెంచడంతో గతంలో 'సురక్షిత నగరం'గా పరిగణించిన దక్షిణ నగరం రఫా నుండి కూడా పాలస్తీనియన్లు తరలివెళుతున్నారు. ఇజ్రాయిల్ దాడులను పెంచడంతో ప్రాణ భయంతో రఫా నుండి పారిపోతు న్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కాగా, ఖాన్‌యూనిస్‌లోని నాసర్ అస్పత్రిలో చిక్కుకుపోయిన వారు అక్కడి నుండి పారిపోతున్నారు. సోమవారం రాత్రి అస్పత్రిని ఖాళీ చేయాల్సిందిగా ఆదేశించిన కొద్దిసేపటికే ఇజ్రాయిల్ దళాలు స్నిపర్ దాడులకు దిగిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో 67 మంది మరణించినట్లు పాలస్తీనియన్ వైద్య అధికారులు తెలిపారు. ఆ సమయంలో డజన్ల కొద్దీ ప్రజలు అసత్రిలో చిక్కుకుపోయారని అన్నారు. అనంతరం 14 నివాసాలు, మూడు మసీదులపై కూడా దాడులు చేశారని అన్నారు. ఇప్పటివరకు ఇజ్రాయిల్ దాడుల్లో సుమారు 28,576 మంది పాలస్తీనియన్లు మరణించగా, సుమారు 68,291 మంది గాయపడినట్లు అధికారులు ప్రకటించారు. ప్రాణభయంతో పరుగులు తీస్తున్న వారిపై ఇజ్రాయిల్ దళాలు దాడికి దిగడాన్ని అస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడాలు తీవ్రంగా ఖండించాయి. ఇకనైనా ఇజ్రాయిల్ తన స్నేహితులు, అంతర్జాతీయ సమాజం సూచనలను పాటించాలని అయా దేశాల నేతలు పేర్కొన్నారు. హమాస్‌ను ఓడించిన మూల్యం చెల్లించేందుకు పౌరులు సిద్ధంగా లేరని అన్నారు.

# పరిపాలన నిల్లు - పబ్లిసిటీ ఫుల్

హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 15:బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన గురుకుల పోస్టులకు నేడు సీఎం రేవంత్ రెడ్డి ఎల్.బి స్టేడియం లో అప్పాయింట్ మెంట్ లెటర్స్ ఇవ్వడం క్రెడిట్ మాజీ సీఎం కేసీఆర్ కు రాకుండా చెయ్యడమే తప్ప 60రోజులలో పరిపాలన నిల్లు - పబ్లిసిటీ ఫుల్ అనే విధంగా ఉందని మాజీ టిఎస్ - విసిసి చైర్మన్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి డా.కేతిరెడ్డి వాసుదేవ రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకే కోసం ఉపాధ్యాయులు ఉద్యోగార్థులతో ఆటలు ఆడుతుందని అన్నారు. మా ప్రభుత్వం హయాంలో ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, బి.సి గురుకులాల్లో 9 క్యాటగిరిల్లో కలిపి 9231 పోస్టులను నోటిఫికేషన్ ఇచ్చి గత ఆగస్ట్ లో పరీక్షలను నిర్వహించిందని అన్ని పోస్టులకు 1:2 నిష్పత్తిలో ఏర్పాట్లు చెయ్యగ శాసనసభ ఎన్నికల కోడ్ అడ్డురవడంతో బ్రేక్ పడిందని సీఎం రేవంత్ రెడ్డి 60రోజులలో నోటిఫికేషన్ ఇవ్వళే పరీక్షలు నిర్వహించాలే కానీ ఉద్యోగాలు మేమే ఇచ్చినట్లు బిల్డప్ కొడుతున్నారు. నేడు ఇస్తున్న పిజిటి 1276 పోస్టులకు సంబంధించి ప్రక్రియ గజి బిజి గందర గోళంగా చేశారని మరి .ముఖ్యంగా దివ్యంగుల రిజర్వేషన్స్ ఇస్తున్నారా లేదా? దివ్యంగా అభ్యర్థులకు వైద్య పరీక్షలు నిర్వహించకుండానే పీజీటి అభ్యర్థుల జాబితా ఎట్లా విడుదల చేస్తారు? అసలు దివ్యంగుల కోట నింపితున్నరా లేదా? అని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ మానిఫెస్ట్ లో చెప్పినట్లు 2లక్షల ఉద్యోగాల ఖాళీలు ఎన్ని ఉన్నాయో చెప్పండి అసలు ఇప్పటి వరకు మీరు ఎల్.బి స్టేడియం లో ఇచ్చిన అపాయింట్ మెట్స్ లెటర్స్ కి సంబందించిన ఉద్యోగాల నోటిఫికేషన్స్ తేదీలు తెలుసుకో రేవంత్ రెడ్డి అసలు మీరు వచ్చాక ఒక నోటిఫికేషన్. కూడా ఇవ్వలేదని మీ మంత్రి పొన్నం ప్రభకర్ చెప్పారని ఇంకా మీరు ఈ బిల్డప్ లు మానండని అయన అన్నారు.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.